WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను భట్టై ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036,9949329705

మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

RNI: APTEL/2020/79173 జాతీయ తెలుగు దినపత్రిక
www.swarnasagaram.com

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 62 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | శుక్రవారం 6 మార్చి 2026 | వెల : 2-00



## తొలిసారిగా డిజిటల్ జనగణన

- యాప్, మస్కట్‌లను ఆవిష్కరించిన అమిత్ షా
- రెండు దశల్లో భారీ కసరత్తు..
- బరిలో 30 లక్షల మంది సిబ్బంది
- 16 భాషల్లో ఆన్‌లైన్‌లో స్వీయ నమోదుకు అవకాశం
- రెండో దశలో 2027 మార్చి ఒకటి నుంచి కులగణన

2



## ఎలాంటి సమయంలోనైనా చమురు సరఫరా చేయడానికి మేం సిద్ధం

అంతర్జాతీయ పరిస్థితులు ఎలా ఉన్నా భారత్‌కు ఆయిల్ ఇచ్చేందుకు సిద్ధమన్న రష్యా రాయబారి



### వైకాపా హయాంలో బిహార్ నుంచి


## ఏపీకి ఎందుకొచ్చారు?

- డిప్యుటేషన్‌పై రావడంలో ఎవరి ప్రోద్బలం ఉంది?
- రఘురామ కస్టడీలో ఉన్నప్పుడు వైద్యుల్ని ఎందుకు పిలిపించారు?
- బిహార్ క్యాడర్ ఐపీఎస్ అధికారి సునీల్‌నాయక్‌పై 5 గంటలపాటు ప్రశ్నల వర్షం
- అరకొర సమాధానాలే.. విచారణకు

3

# ఒక్కరు కాదు.. ముగ్గురు ముద్దు

- ఇద్దరు, అంతకు మించి పిల్లల్ని కంటే.. రెండో బిడ్డ నుంచి ఒక్కొక్కరికి రూ.25 వేలు
- 18 ఏళ్ల వరకు ఉచిత విద్య
- పేరెంటింగ్‌కు ఒక్కో బిడ్డకు అదనంగా నెల సెలవులు
- పిల్లలు పుట్టని పేద దంపతులకు ప్రభుత్వాసుపత్రుల్లోనే ఐవీఎఫ్ సేవలు
- జనాభా నిర్వహణ విధానంపై ముసాయిదా విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి, స్వర్ణసాగరం

రెండో బిడ్డ, అంతకంటే ఎక్కువ మంది పిల్లల్ని కంటే ప్రసవం సమయంలోనే ఒక్కో బిడ్డకు రూ.25 వేల చొప్పున తల్లిదండ్రులకు ప్రోత్సాహకం అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఆ పిల్లలకు 18 ఏళ్ల వరకు ఉచిత విద్య అందిస్తామని వెల్లడించారు. ఇద్దర్ని మించి కనే ప్రభుత్వోద్యోగులకు ప్రత్యేక సెలవులు ఇస్తామని వెల్లడించారు. 'జనాభా నిర్వహణ విధానం'పై సీఎం చంద్రబాబు శాసనసభలో గురువారం ముసాయిదా - మిగతా3లో

### భారత ప్రభుత్వం ఎన్నడూ ఇంత పిరికిగా వ్యవహరించలేదు

- ప్రధాని మోదీ ఇతర దేశాలకు సరెండర్ చేసి రాజీకి వచ్చారు
- భారత్ పొరుగుదేశాలకు పశ్చిమాసియా ఉద్రిక్తతలు
- అయినా మోదీ మౌనమే వహిస్తారా? రాహుల్ గాంధీ



2




## రాజ్యసభకు నితీశ్ నామినేషన్

- నామినేషన్ వేయడానికి ముందు అమిత్ షా, నితిన్ నబీన్‌తో భేటీ అయిన నితీశ్ కుమార్
- బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్ కూడా
- బిహార్‌లో మొత్తం ఆరుగురు అభ్యర్థుల నామినేషన్లు
- సీఎం పదవి నుంచి తప్పుకుంటున్నట్లు నితీశ్ ప్రకటన
- కొత్త ప్రభుత్వానికి తన సహకారం

2

# చర్చ లేకుండా డైవర్షన్!



- పక్కదారి పట్టించి.. గందరగోళం సృష్టించి.. మండలిలో మమ..
- గొడవల మధ్యే ఆనం హడావిడి స్టేట్‌మెంట్
- ఇందాపూర్ -- హెరిటేజ్ బంధం బయటపడుతుందనే భయం
- హెరిటేజ్ కోసమే చంద్రబాబు కల్తీ నెయ్యి ఆరోపణలు
- వ్యాపార ప్రయోజనాల కోసం లడ్డూపై దుష్ప్రచారం
- ఆధారాలతో నిలదీస్తే సమాధానం చెప్పలేక బెంబేలు
- టీటీడీ చైర్మన్ కళంకిత వ్యవహారంపైనా నోరుమెదపని అధికారపక్షం

3

- ఇరాన్‌లో బాలిస్టిక్ క్షిపణి కేంద్రాలపై అమెరికా-ఇజ్రాయెల్ దాడులు
- లెబనాన్‌లో హెజ్‌బొల్లా స్థావరాలపైనా..
- యుద్ధాన్ని విస్తరిస్తున్న ఇరాన్
- అజర్‌బైజాన్‌పైకి డ్రోన్లు - ఒమన్ పోర్టుపైనా..
- గల్ఫ్ దేశాలపై కొనసాగింపు
- యుద్ధనౌకపై దాడికి ప్రతీకారం తీర్చుకుంటాం: ఇరాన్
- శ్రీలంక తీరంలోకి మరో ఇరాన్ నౌక

# దద్దరిల్లుతోన్న పశ్చిమాసియా



దుబాయ్, స్వర్ణసాగరం

క్షిపణులు, బాంబులు, డ్రోన్ల దాడులతో యుద్ధం ఆరో రోజైన గురువారమూ పశ్చిమాసియా దద్దరిల్లింది. కొత్త ప్రాంతాలకూ దాడులు విస్తరించాయి. ఇరాన్‌లోని దీర్ఘ శ్రేణి బాలిస్టిక్ క్షిపణి కేంద్రాలతోపాటు టెహ్రాన్‌సహా ఇతర నగరాలపై ఇజ్రాయెల్ వరుస వైమానిక దాడులు చేసింది. లెబనాన్‌లోని 80 హెజ్‌బొల్లా మిలిటెంట్ల కేంద్రాలపైనా విరుచుకుపడింది. ఇరాన్ కూడా దాడులను కొనసాగించింది. ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్, జెరూసలెంలపై క్షిపణులు, డ్రోన్ల వర్షం కురిపించింది. కొత్తగా అజర్‌బైజాన్‌పై దాడులు చేసింది. ఒమన్ పోర్టుపైనా దాడి చేసినట్లు సమాచారం. గల్ఫ్ దేశాలనూ ఇరాన్ మరోసారి లక్ష్యంగా చేసుకుంది. హిందూ మహా సముద్రంలో తమ యుద్ధ నౌకను ముంచేయడంపై ఇరాన్ తీవ్రంగా స్పందించింది. సముద్రంలో దారుణానికి అమెరికా పాల్పడిందని, - మిగతా3లో

# దద్దరిల్లుతోన్న పశ్చిమాసియా

-మొదటిపేజీ తరువాయి

దానికి తప్పకుండా చింతిస్తుందని, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రక్తం కళ్లచూస్తామని హెచ్చరించింది. యుద్ధం కారణంగా 5 రోజులుగా మూతపడ్డ పశ్చిమాసియాలోని విమానాశ్రయాలు ఇప్పుడిప్పుడే తెరుచుకుంటున్నాయి. ప్రత్యేక విమానాల ద్వారా అక్కడ చిక్కుకుపోయిన వారిని తరలిస్తున్నారు. లెబనాన్‌పై ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 8 మంది మరణించారు. పాలస్తీనా శరణార్థుల బెదావీ శిబిరంతోపాటు తీర ప్రాంత హైవేపై మూడు చోట్ల దాడులు జరిగాయి. మరోవైపు హెజ్‌బొల్లా చీఫ్ నయీం ఖాసిం తొలిసారిగా ఇజ్రాయెల్ దాడులపై స్పందించారు. ఆయుధాలను వదిలేయాలన్న లెబనాన్ ప్రభుత్వ ప్రతిపాదనను తిరస్కరించారు. ఇజ్రాయెల్ దాడులు చేసినంత కాలం ప్రతిఘటిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.
ఖియాం గ్రామంలో ఇజ్రాయెల్ దళాలపై దాడి చేస్తున్న దృశ్యాలను హెజ్‌బొల్లా విడుదల చేసింది.
ఇరాన్ రాజధాని టెహ్రాన్ తూర్పు, పశ్చిమ ప్రాంతాల్లో పేలుడు శబ్దాలు వినిపించాయి. కరాజ్ ప్రాంతమూ బాంబుల మోతతో దద్దరిల్లింది. నగరంలోని పలు మౌలిక వసతులపైనా దాడులు జరిగాయి.
లెబనాన్‌లో ఇప్పటిదాకా 102 మంది మరణించారు. 83,000 మంది నిరాశ్రయులయ్యారు.

**174 నగరాలపై దాడులు**

ఇప్పటిదాకా ఇరాన్‌లోని 174 నగరాలపై అమెరికా–ఇజ్రాయెల్ దాడులు చేశాయని రెడ్ క్రెసెంట్ సొసైటీ వెల్లడించింది. మొత్తం 636 ప్రాంతాలపై 1,332 దాడులు చేశాయని వివరించింది. పలు నగరాల్లో నివాస భవనాలనూ లక్ష్యంగా చేసుకున్నాయని తెలిపింది.

**దాడులను విస్తరించిన ఇరాన్**

అజర్‌బైజాన్‌లోని నక్షివాన్ విమానాశ్రయంపై ఇరాన్ డ్రోన్ దాడి చేసింది. అది విమానాశ్రయ సమీపంలో కూలిపోయింది. మరో డ్రోన్ పాఠశాలవద్ద పడింది. దీంతో ఇద్దరు గాయపడ్డారు. అయితే తాము అజర్‌బైజాన్‌ను లక్ష్యంగా చేసుకోలేదని ఇరాన్ అంటోంది. బహ్రెయిన్‌లోని ప్రభుత్వరంగ చమురు శుద్ధి కేంద్రంపై ఇరాన్ దాడులు చేసింది. అయితే ఎలాంటి నష్టం జరగలేదని బహ్రెయిన్ వెల్లడించింది.
ముందు జాగ్రత్త చర్యగా దోహాలోని అమెరికా ఎంబసీ సమీపంలో ఉంటున్న ప్రజలను ఖతార్ ఖాళీ చేయించింది. నగరంపై క్షిపణి దాడి జరిగింది.
తమ అల్–జాఫ్ ప్రావిన్సులోకి దూసుకొచ్చిన డ్రోన్‌ను కూల్చివేశామని సౌదీ అరేబియా వెల్లడించింది.
అబుధాబీలో ఉన్న అల్ ధఫ్రా అమెరికా వైమానిక స్థావరంపై డ్రోన్ దాడి జరిగింది. ఈ దాడి కారణంగా శిథిలాలు పడి ఆరుగురు గాయపడ్డారు.
కువైట్ తీరంలో ఓ నౌకపై దాడి జరిగింది.
మూడు విడతలుగా తమ దేశంపై ప్రయోగించిన క్షిపణులను అడ్డుకున్నామని ఇజ్రాయెల్ ప్రకటించింది.
ఇరాన్‌కు మద్దతుగా ఇర్బిల్‌లోని అమెరికా స్థావరాలు, కాన్సులేట్‌పై మిలిటెంట్లు క్షిపణులు, డ్రోన్లతో దాడులు చేశారు. వీటిలో చాలావాటిని అమెరికా బలగాలు అడ్డుకున్నాయి. కొన్ని నివాస భవనాలపై పడ్డాయి. యుద్ధం మొదలైనప్పటి నుంచి 100 దాడులు జరిగాయని ఇర్బిల్ గవర్నర్ ఓమెద్ ఖోష్నా తెలిపారు.
పర్షియన్ గల్ఫ్‌లోని యూఎస్ ట్యాంకర్‌పై క్షిపణితో దాడి చేశామని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ ప్రకటించింది. నౌక నుంచి భారీ ఎత్తున మంటలు ఎగిసిపడుతున్నట్లు వెల్లడించింది. ప్రాణ నష్టానికి సంబంధించిన వివరాలు ఇంకా తెలియరాలేదు. తమ యుద్ధ నౌకపై దాడికి ప్రతిస్పందనగానే దాడి జరిగిందని ఇరాన్ అధికారులు పేర్కొన్నారు.
యూఏఈలోని భారతీయులు జాగ్రత్తగా ఉండాలని భారత్ హెచ్చరికలు జారీచేసింది. స్థానిక ప్రభుత్వ నిబంధనలను పాటించాలని, అక్కడ చిక్కుకున్నవారు సంబంధిత విమానయాన సంస్థలను సంప్రదించాలని కోరింది. ఖమేనీ కుమారుడిని అంగీకరించం: ట్రంప్
ఇరాన్‌పై యుద్ధం విషయంలో తనకు 10కి 15 మార్కులు ఇచ్చుకుంటానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించుకున్నారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఎన్నికకు సహకరిస్తానని, అయితే ఖమేనీ కుమారుడిని అంగీకరించబోనని స్పష్టం చేశారు.
పశ్చిమాసియాలో మరిన్ని యుద్ధ విమానాలను మోహరిస్తున్నామని బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ తెలిపారు. తమ స్థావరాల భద్రత కోసం వీటిని వినియోగిస్తామని వివరించారు.
యుద్ధం కారణంగా తొలి రెండు రోజుల్లో లక్ష మంది టెహ్రాన్ వదిలేశారని ఐరాస వెల్లడించింది. రోజుకు 2వేల వాహనాల ద్వారాతరలివెళ్తున్నారని వివరించింది.
యుద్ధంలో తమ స్థావరాలను ఉపయోగించుకోవడానికి స్పెయిన్ అనుమతించిందని అమెరికా ప్రకటించడాన్ని ఆ దేశం తప్పుబట్టింది. ఇరాన్ యుద్ధాన్ని ఆపేందుకు కాంగ్రెస్‌లో జరిగిన ప్రయత్నాన్ని సెనెట్ రిపబ్లికన్లు అడ్డుకున్నారు. యుద్ధ అధికారాల తీర్మానాన్ని 47–53ఓట్లతో సెనెట్ తిరస్కరించింది. ట్రంప్‌నకు రిపబ్లికన్లు ముందస్తు మద్దతు ప్రకటించారు. ఉద్రిక్తతలు తగ్గాలని కెనడా, ఆస్ట్రేలియా ప్రధానులు మార్క్ కార్నీ, ఆంథోనీ ఆల్బనీస్‌లు విజ్ఞప్తి చేశారు. ఇరాన్‌వద్ద అణ్వాయుధం ఉండకూడదని స్పష్టం చేశారు. తమకు మద్దతుగా ఇరాన్‌పై యుద్ధం చేయాలని కుర్దిష్ ఇరానియన్ అసమ్మతి గ్రూపును అమెరికా కోరింది. ఇప్పటికే కుర్దిష్ మిలిటెంట్లు ఇరాన్ సరిహద్దుల్లో మోహరించి ఉన్నారు.
దాడుల కారణంగా ఇప్పటిదాకా ఇరాన్‌లో 1,230 మంది మరణించారు.
యుద్ధంలో సైనిక సాయం చేయాల్సిందిగా ఇరాన్ తమను కోరలేదని రష్యా వెల్లడించింది.
ఇరాన్‌పై దాడులు చేయడానికి అమెరికా తమ నౌకాశ్రయాలను వాడుకుంటోందంటూ వస్తున్న వార్తలను భారత్ తీవ్రంగా ఖండించింది.
ఇరాన్ సుప్రీం లీడర్‌గా ఇంకా ఎవరినీ ఎన్నుకోలేదని తెలుస్తోంది. ఇంకా ఆ ప్రక్రియ కొనసాగుతోందని భారత్‌లో సుప్రీం లీడర్ ప్రతినిధి ఆయతుల్లా డాక్టర్ అబ్దుల్ మజీద్ హకీమెలాహీ వెల్లడించారు.
అమెరికాది దారుణ నేరం: అరాగ్చీ
ఐరిస్ దేనా–75 నౌకను ముంచడం ద్వారా అమెరికా దారుణ నేరానికి పాల్పడిందని ఇరాన్ విదేశాంగశాఖ మంత్రి అబ్బాస్ అరాగ్చీ వ్యాఖ్యానించారు. 'నా మాటలను గుర్తుంచుకోండి. అమెరికా త్వరలోనే ఘోరంగా చింతించాల్సి వస్తుంది' అని స్పష్టం చేశారు.
'యూదుల రక్తం చిందించండి.. ట్రంప్ రక్తం చిందించండి' అంటూ ఇరాన్ మతాధికారి ఆయతుల్లా అబ్దుల్లా జావాదీ అమోలీ పిలుపునిచ్చారు. ఇలా ఒక మతాధికారి హింసకు పిలుపునివ్వడం బహు అరుదు.

**'ఇరాన్ దాడులు తగ్గాయ్'**

ఇరాన్ నుంచి క్షిపణులు, డ్రోన్ల ప్రయోగాలు తగ్గాయని అమెరికా, ఇజ్రాయెల్ సైనికాధికారులు తెలిపారు. బాలిస్టిక్ క్షిపణులు, లాంఛర్లు, డ్రోన్లు తగ్గిపోయాయని వెల్లడించారు. ఈ నేపథ్యంలో దేశమంతా నిబంధనలను కొంత సడలిస్తున్నామని ప్రకటించారు.

**తెరుచుకున్న ఇజ్రాయెల్ గగనతలం**

ఇజ్రాయెల్ గగనతలాన్ని గురువారం పరిమితంగా తెరిచారు. గంటకు ఒక విమానాన్ని అనుమతించారు. అదీ ఇజ్రాయెల్‌కు వచ్చే వాటినే అనుమతించారు. మొత్తంగా 5,000 మందిని తీసుకొచ్చారు. బయటకు వెళ్లే విమానాలను అనుమతించడం లేదు.
ఒమన్ రాజధాని మస్కట్ నుంచి తమ విమానాలను నడుపుతామని ఖతార్ ప్రకటించింది. అక్కడి నుంచి ఆమ్‌స్టర్‌డాం, బెర్లిన్, కోపెన్‌హాగన్, లండన్, మద్రీద్, రోమ్‌లకు నడుపుతామని వెల్లడించింది. గురువారం కొన్ని విమానాలను ఆ సంస్థ నడిపింది. ఖతార్ గగనతలం మూసే ఉంది.
యుద్ధం కారణంగా తమ దేశంలో చిక్కుకుపోయిన వారికి వీసా గడువును పొడిగిస్తామని ఇండోనేసియా ప్రకటించింది. బాలి నుంచి దుబాయ్, దోహా, అబుధాబీలకు వెళ్లాల్సిన 6,000 మంది ఉన్నారని వివరించింది.

**గల్ఫ్‌పై దాడులు ఆపండి..**

గల్ఫ్ దేశాలపై దాడులను ఆపాలని ఇరాన్‌ను అరబ్ లీగ్ అధ్యక్షుడు అహ్మద్ అబౌల్ ఘీత్ కోరారు. ఇరాన్ చర్య వ్యూహాత్మక తప్పిదమని స్పష్టం చేశారు. ఆ దేశం తన విచక్షణను ఉపయోగించాలని సూచించారు. అరబ్ లీగ్‌లో 22 దేశాలున్నాయి.
ఒమన్‌వద్ద సోమవారం నౌకపై జరిగిన దాడిలో మరణించిన వారిలో బిహార్‌కు చెందిన కెప్టెన్ ఆశిష్ కుమార్, ముంబయికి చెందిన దీక్షిత్ సోలంకీ ఉన్నారు. రాజస్థాన్‌కు చెందిన దలీప్ సింగ్ ఆచూకీ తెలియడం లేదు.

**భారత్, చైనా నౌకలకు అనుమతి!**

ఇరాన్ హెచ్చరికలతో వందలాది నౌకలు హర్మూజ్ సముద్ర మార్గంలోనే నిలిచిపోయినట్లు అంచనా. ఈ నౌకల్లో దాదాపు 23వేల మంది భారత సిబ్బంది ఉన్నట్లు అంచనా.
అమెరికా, ఇజ్రాయెల్, ఐరోపాతోపాటు వాటికి మద్దతు పలికే దేశాల నౌకలను హర్మూజ్ మీదుగా అనుమతించేది లేదని ఐఆర్‌జీసీ స్పష్టంచేసింది. భారత్, చైనా నౌకలకు అనుమతిచ్చినట్లు సమాచారం.

**ఖమేనీ మృతికి భారత్ సంతాపం**

దిల్లీ: ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ మృతికి భారత్ సంతాపం తెలిపింది. గురువారం దిల్లీలోని ఇరాన్ ఎంబసీకి వెళ్లిన విదేశాంగశాఖ కార్యదర్శి విక్రం మిస్రీ సంతాప సందేశంపై భారత్ తరఫున సంతకం చేశారు. 'భారత ప్రభుత్వం, ప్రజల తరఫున ఖమేనీ మృతికి తీవ్ర సంతాపం తెలుపుతున్నాం. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాం' అని సంతాప సందేశంలో రాశారు. ఇరాన్ రాయబారి మహమ్మద్ ఫతాలీతో మిస్రీ కొంత సేపు మాట్లాడారు. ఖమేనీ మరణించిన 6 రోజుల తర్వాత భారత్ ఆయన మృతికి సంతాపం తెలపడం గమనార్హం. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్.. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీకి ఫోన్ చేసి మాట్లాడారు. పశ్చిమాసియాలో పరిస్థితులపై చర్చించారు. ఖమేనీపై దాడి చేసి చంపేయడం, హిందూ మహా సముద్రంలో ఇరాన్ యుద్ధ నౌకను అమెరికా ముంచేయడంపై ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడాన్ని ప్రతిపక్షాలు తప్పుబట్టాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్పందించింది.

# భారత ప్రభుత్వం ఎన్నడూ ఇంత పిరికిగా వ్యవహరించలేదు

పశ్చిమాసియా సైనిక ఘర్షణ చివరకు భారత్ పొరుగుదేశం దాకా చేరుకుందని, అయినా ప్రధాని మోదీ మౌనంగా ఉండటాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుపట్టారు. శ్రీలంక సమీపంలోని హిందూ మహాసముద్రంలో ఇరాన్‌కు చెందిన ఐఆర్ఐఎస్ దేనా యుద్ధనౌకను అమెరికా జలాంతర్గామి ముంచేసినా మోదీ మాట్లాడకపోవడం సరికాదన్నారు. ఈమేరకు గురువారం ఆయన ఒక ట్వీట్ చేశారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో మన దేశం తరఫున ధైర్యంగా నిలువగలిగే, మాట్లాడగలిగే నాయకుడు కావాలని రాహుల్ పేర్కొన్నారు. కానీ భారతదేశ వ్యూహాత్మక స్వతంత్రతను ప్రధాని మోదీ ఇతర దేశాలకు సరెండర్ చేసి రాజీకి వచ్చారని మండిపడ్డారు.
ఇరాన్ నౌకను అమెరికా ముంచేసిన అంశంపై ఇప్పటిదాకా భారత ప్రధాని ఒక్కమాట కూడా మాట్లాడలేదన్నారు. గల్ఫ్ ప్రాంతంలో జరుగుతున్న సైనిక ఘర్షణ వల్ల భారత్‌కు జరిగే ముడి చమురు సప్లైలకూ ముప్పు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. భారత్ వినియోగించే ముడి చమురులో 40 శాతానికిపైగా ఇరాన్‌కు చెందిన హోర్ముజ్ జలసంధి మీదుగానే వస్తుంటుందని గుర్తుచేశారు. ఈ పరిణామాలు ముడి చమురు, సహజ వాయువు విభాగాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయని రాహుల్ హెచ్చరించారు. ప్రస్తుతం యావత్ ప్రపంచం అనిశ్చితిలో ఉందని, రాబోయేది కష్టకాలమని ఆయన వ్యాఖ్యానించారు.

**భారత ప్రభుత్వం ఎన్నడూ ఇంత పిరికిగా వ్యవహరించలేదు**

భారత ప్రభుత్వం గతంలో ఎన్నడూ ఇంత పిరికిగా, భయంగా వ్యవహరించలేదని కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ విమర్శించారు. శ్రీలంక తీరంలో ఇరాన్ యుద్ధనౌకను అమెరికా ముంచేసిన ఘటనపై మాట్లాడేందుకూ ప్రధాని మోదీ సాహసించడం లేదని ఆయన మండిపడ్డారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని అమెరికా హత్య చేసిన ఘటనపై స్పందించని మోదీ, ఇరాన్ యుద్ధ నౌక ఘటనపై మాట్లాడకపోవడంలో పెద్ద విడ్డూరమేం లేదన్నారు. ఈమేరకు జైరామ్ రమేశ్ ఒక ట్వీట్ చేశారు. భారత నౌకాదళం మిలన్ సైనిక విన్యాసాలు తొలిసారిగా 1995లో జరిగాయని, 13వసారి ఈ కార్యక్రమాన్ని 2026 ఫిబ్రవరి 19 నుంచి 25 వరకు విశాఖపట్నంలో నిర్వహించారని ఆయన చెప్పారు. ఈ విన్యాసాలను స్వయంగా భారత రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమెరికా, ఇరాన్ సహా 18 దేశాల యుద్ధనౌకలు పాల్గొన్నాయన్నారు. విశాఖపట్నం నుంచి స్వదేశానికి తిరిగి వెళ్తున్న ఇరాన్ యుద్ధ నౌకను మార్చి 4న శ్రీలంక సమీపంలో అమెరికా ముంచేయడాన్ని జైరామ్ రమేశ్ ఖండించారు. దీనిపై ఇప్పటిదాకా భారత్ ఎలాంటి అధికారిక ప్రకటనను విడుదల చేయకపోవడం దారుణమన్నారు.

# భారత్‌కు ఎలాంటి సమయంలోనైనా చమురు సరఫరా చేయడానికి మేం సిద్ధం

పశ్చిమ ఆసియాలో యుద్ధ వాతావరణం కొనసాగుతున్న వేళ, అంతర్జాతీయంగా చమురు ధరలు పెరిగే ప్రమాదం ఉందన్న ఆందోళనల నడుమ రష్యా కీలక ప్రకటన చేసింది. ప్రపంచవ్యాప్తంగా ఎలాంటి పరిస్థితులు నెలకొన్నప్పటికీ, భారత్‌కు ముడి చమురు సరఫరా చేసేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగానే ఉన్నామని భారత్‌లోని రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ స్పష్టం చేశారు. హోర్ముజ్ జలసంధి మూసివేత భయాలు, తద్వారా ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందన్న వార్తల నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నేడు న్యూఢిల్లీలో విలేకరులతో మాట్లాడిన అలిపోవ్.. చమురు సరఫరాదారులు ఎవరనేది నిర్ణయించుకోవాల్సింది భారత నాయకత్వమేనని, అయితే రష్యా మాత్రం భారత్‌కు ఆయిల్ ఇచ్చేందుకు ఎప్పుడూ సానుకూలంగానే ఉంటుందని భరోసా ఇచ్చారు. పశ్చిమ ఆసియాలో జరుగుతున్న ఘర్షణలపై స్పందిస్తూ, సమస్య ఏదైనా చర్చల ద్వారానే పరిష్కారం లభిస్తుందని అలిపోవ్ అభిప్రాయపడ్డారు. వీలైనంత త్వరగా ఈ ఘర్షణలకు ముగింపు పలకాల్సిన అవసరం ఉందన్నారు. ఇదే సమయంలో యుద్ధం ఇంకెంత కాలం కొనసాగుతుందని విలేకరులు ప్రశ్నించగా.. "ఆ విషయం నాకేం తెలుసు? ఈ ప్రశ్నకు సమాధానం నాకంటే అమెరికాకే బాగా తెలుసు" అని ఆయన వ్యంగ్యంగా బదులిచ్చారు. మరోవైపు, ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన సాయుధ దాడులను రష్యా తీవ్రంగా ఖండించింది. పరిస్థితిని తిరిగి రాజకీయ, దౌత్యపరమైన పరిష్కార మార్గంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పింది. ఈ మేరకు రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్, ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాఘ్చితో శనివారం ఫోన్లో మాట్లాడారు. ఇరాన్ అణు కార్యక్రమానికి సంబంధించిన శాంతియుత చర్చలకు విఘాతం కలిగించేలా అమెరికా, ఇజ్రాయెల్ వ్యవహరించాయని, వారి దుందుడుకు చర్యలను అడ్డుకునేందుకు ఇరాన్ నాయకత్వం తీసుకుంటున్న చర్యలను అరాఘ్చి వివరించారు. ఈ అంశంపై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సమావేశాన్ని అత్యవసరంగా ఏర్పాటు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. దీనిపై స్పందించిన రష్యా విదేశాంగ మంత్రి లావ్‌రోవ్.. అమెరికా, ఇజ్రాయెల్ దాడులు అంతర్జాతీయ చట్టాల సూత్రాలకు, నిబంధనలకు విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాంతీయ, ప్రపంచ స్థిరత్వానికి ఇవి తీవ్ర ముప్పు అని, పర్యవసానాలను పూర్తిగా విస్మరించి దాడులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఇరాన్‌పై దాడులను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. పరస్పర గౌరవం, అంతర్జాతీయ చట్టాల ఆధారంగా శాంతియుత పరిష్కారాల కోసం ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి వేదికగా కృషి చేసేందుకు రష్యా సిద్ధంగా ఉందని లావ్‌రోవ్ హామీ ఇచ్చారు. ఇటీవల ఇరాన్ క్షిపణి సామర్థ్యాలను, సైనిక మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడులు చేయడంతో పశ్చిమ ఆసియాలో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీతో సహా పలువురు అగ్రనాయకులు మరణించడంతో పరిస్థితి మరింత దిగజారింది. దీనికి ప్రతిగా ఇరాన్ కూడా డ్రోన్, క్షిపణి దాడులతో అమెరికా స్థావరాలు, మిత్రపక్షాల బలగాలపై విరుచుకుపడుతోంది. ఈ పరిణామాల నేపథ్యంలో రష్యా రాయబారి చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## తొలిసారిగా డిజిటల్ జనగణన

స్వర్ణసాగరం న్యూఢిల్లీ

దేశ చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా ప్రతిష్టాత్మక జనాభా లెక్కల (సెన్సస్–2027) సేకరణకు కేంద్రం సిద్ధమైంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఎన్యుమరేషన్ ప్రక్రియను తొలిసారిగా పూర్తిగా డిజిటల్ పద్ధతిలో నిర్వహించనుంది. ఇందుకోసం రూపొందించిన నాలుగు అత్యాధునిక డిజిటల్ యాప్‌లు, పోర్టల్స్‌తో పాటు 'ప్రగతి', 'వికాస్'అనే మస్కట్‌లను కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఢిల్లీలో గురువారం లాంఛనంగా ఆవిష్కరించారు.

**టెక్నాలజీతో సులభంగా ఇంటింటి సర్వే**

సుమారు 30 లక్షల మంది సిబ్బందితో ఈ బృహత్తర కార్యక్రమాన్ని కేంద్రం చేపట్టనుంది. కాగితాలతో పనిలేకుండా, సీ––డాక్ ఆధ్వర్యంలో రూపొందించిన యాప్‌ల ద్వారా ఆఫ్‌లైన్‌లోనూ సిబ్బంది డేటాను సేకరిస్తారు. ఈసారి ప్రజలకు 'సెల్ఫ్ ఎన్యుమరేషన్'(స్వీయ నమోదు) సౌకర్యాన్ని కల్పిస్తున్నారు. ఎన్యుమరేటర్ ఇంటికి రాకముందే, ప్రజలు తమ స్మార్ట్ ఫోన్ల ద్వారా 16 ప్రాంతీయ భాషల్లో కుటుంబ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఇలా చేయగానే వచ్చే ప్రత్యేక ఐడీని సిబ్బందికి చూపిస్తే సరిపోతుంది.

**ఆకర్షణీయంగా 'ప్రగతి', 'వికాస్':**

జనగణన ప్రక్రియలో స్త్రీ, పురుషుల సమాన భాగస్వామ్యానికి ప్రతీకగా మహిళా ఎన్యుమరేటర్‌ను 'ప్రగతి'గా, పురుష ఎన్యుమరేటర్‌ను 'వికాస్'గా నామకరణం చేస్తూ మస్కట్‌లను విడుదల చేశారు. 2047 నాటికి వికసిత భారత్ లక్ష్యాన్ని ఇవి ప్రతిబింబిస్తాయని ప్రభుత్వం తెలిపింది.

**నాలుగు కీలక సాధనాలు ఇవే.. :**

హౌస్‌లిస్టింగ్ వెబ్ యాప్: శాటిలైట్ మ్యాప్‌ల ద్వారా భౌగోళికంగా డిజిటల్ బ్లాక్‌ల రూపకల్పనకు ఇది ఉపయోగపడుతుంది.
హెచ్‌ఎల్ఓ యాప్: ఎన్యుమరేటర్లు నేరుగా డేటాను సర్వర్‌కు పంపేందుకు ఈ ఆఫ్‌లైన్ మొబైల్ యాప్ ఉపకరిస్తుంది.
స్వీయ నమోదు పోర్టల్ (ఎస్ఈ పోర్టల్ ): ప్రజలు నేరుగా తమ వివరాలు నమోదు చేసుకునే వెబ్‌సైట్.
సెన్సస్ మేనేజ్‌మెంట్ సిస్టమ్: అధికారులంతా ఎప్పటికప్పుడు సర్వే పురోగతిని పర్యవేక్షించే రియల్––టైం డ్యాష్‌బోర్డ్.

**రెండు దశల్లో సెన్సస్.. కులగణన కూడా :**

జనగణన ప్రక్రియ రెండు దశల్లో జరగనుంది. ఇళ్ల వివరాలు సేకరించే మొదటి దశ (హౌస్ లిస్టింగ్) 2026 ఏప్రిల్ 1 నుంచి సెపట?టంబర్ 30 మధ్య రాష్ట్రాల వెసులుబాటును బట్టి 30 రోజుల పాటు జరుగుతుంది. వ్యక్తుల వివరాలు సేకరించే రెండో దశ (జనాభా లెక్కింపు) 2027 ఫిబ్రవరిలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తారు. విశేషమేమిటంటే, ఈ రెండో దశలోనే కులగణన వివరాలు కూడా సేకరిస్తారు. ఈ జనాభా లెక్కలకు 2027 మార్చి 1వ తేదీని ప్రామాణిక తేదీగా నిర్ణయించారు. మంచు ప్రభావం ఉండే ప్రాంతాల్లో (లద్దాఖ్, జమ్మూకశ?మర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్) మాత్రం 2026 సెపట?టంబర్‌కల్లా ఈ సర్వేను పూర్తి చేస్తారు.

## రాజ్యసభకు నితీశ్ నామినేషన్

పట్నా

బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, బీజేపీ చీఫ్ నితిన్ నబీన్ సహా ఐదుగురు గురువారం ఎన్డీయే తరఫున రాజ్యసభ అభ్యర్థులుగా నామినేషన్లు వేశారు. జేడీయూ చీఫ్‌గా ఉన్న నితీశ్ కుమార్, జనవరిలో బీజేపీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన నబీన్‌లు ఢిల్లీ నుంచి వచ్చిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమక్షంలో విధాన సభ సెక్రటేరియట్‌లో అధికారులకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. నామినేషన్లు వేసిన ఎన్డీయే అభ్యర్థుల్లో జేడీయూకు చెందిన కేంద్ర మంత్రి రామ్‌నాథ్ ఠాకూర్, ఆర్ఎల్ఎం చీఫ్ ఉపేంద్ర కుష్వాహ, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివేశ్ కుమార్ ఉన్నారు. వీరితోపాటు ఆర్జేడీ బలపరిచిన సిట్టింగ్ ఎంపీ, వ్యాపారవేత్త అమరేంద్ర ధారి సింగ్ సైతం నామినేషన్ వేశారు. ఆయన వెంట ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ ఉన్నారు.

**డిప్యూటీ సీఎంగా నిశాంత్**

సీఎం నితీశ్ కుమారుడు నిశాంత్ కుమార్ క్రియాశీల రాజకీయాల్లోకి వస్తున్నట్లుగా వార్తలు గుప్పుమన్న రెండు రోజుల్లోనే నితీశ్ రాజ్యసభకు నామినేషన్ వేయడం గమనార్హం. నితీశ్ కుమార్ రాజీనామాతో సీఎం పదవిని బీజేపీ నేత చేపడతారని భావిస్తున్నారు. అదేవిధంగా, ఇంజనీరింగ్ పట్టభద్రుడైన 40 ఏళ్ల నిశాంత్ కొత్త ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా చేరుతారని అంటున్నారు. సీఎం రేసులో ఉన్న వారిలో ప్రస్తుత డిప్యూటీ సీఎం సమ్రాట్ చౌదరి పేరు గట్టిగా వినిపిస్తోంది.

**నితీశ్ నివాసం వద్ద నిరసనలు..**

గతేడాది నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అధికార ఎన్డీయేను అఖండ విజయం వైపు నడిపించిన నితీశ్ రాజీనామాతో బీజేపీ నేత ఒకరు ఆ పదవిని చేపట్టే అవకాశం ఉంది. ఇప్పటివరకు ఆ పార్టీ అభ్యర్థి సీఎం పదవిని చేపట్టని ఏకైక హిందీ రాష్ట్రం బిహార్. అయితే, నితీశ్ నిర్ణయాన్ని నిరసిస్తూ జేడీయూ కార్యకర్తలు ఆయన నివాసం వద్దకు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. 'రాష్ట్ర రాజకీయాలను వదిలి రాజ్యసభకు వెళ్లా లని నితీష్ తీసుకున్న నిర్ణయం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఆయన నిర్ణయంపై పార్టీ కార్యకర్తలు సంతోషంగా లేరు. ఆయన సీఎంగా కొనసాగాలి' అని రాష్ట్ర సున్నీ వక్ఫ్ బోర్డు చైర్మన్, జేడీ(యూ) నేత అల్హాజ్ మొహమ్మద్ ఇర్షాదుల్లా అన్నారు. నితీశ్ ట్వీట్ చూడగానే ఆయన రాసింది కాదని తేలిపోయింది. అది ఢిల్లీ నుంచి వచ్చిన ఆదేశమని అర్థ మైందని ఆర్జేడీ మరో నేత మనోజ్ ఝా వ్యాఖ్యానించారు.

**నితీశ్ స్వచ్ఛంద నిర్ణయం.**

బిహార్‌లో చోటుచేసుకున్న ఆకస్మిక పరిణామంపై కేంద్ర మంత్రి గిరిరాజ్ కిశోర్ స్పందించారు. "రాజ్యసభకు వెళ్లాలనుకుంటున్నట్లు నితీశ్ మూడేళ్ల క్రితమే తెలిపారు. ఇప్పుడు ఆయన ఆమేరకు నిర్ణయం తీసుకున్నారు. ఆయన స్వచ్ఛందంగా తీసుకున్న నిర్ణయమిది. భవిష్యత్తులో ఏ ప్రభుత్వం ఏర్పడినా అది ఆయన నాయకత్వంలోనే ఉంటుంది'అని తెలిపారు.

**ఆ ఒక్క సీటు ఆర్జేడీకి దక్కుతుందా?**

ప్రస్తుతం బిహార్‌లో ఎన్నికలు జరుగుతున్న ఐదు రాజ్యసభ స్థానాలకు గాను రెండు ఆర్జేడీకి చెందినవే. 2025 ఎన్నికల్లో ఆ పార్టీకి 25 అసెంబ్లీ సీట్లు మాత్రమే దక్కడంతో ప్రస్తుతం కేవలం ఒక్క స్థానానికి మాత్రమే పోటీ చేస్తోంది. ఆర్జేడీకి మహాగఠ్ బంధన్‌లోని మరో 10 మంది సభ్యులు ఇప్పటికే మద్దతు తెలిపారు. ఎంఐఎం, బీఎస్పీలకు చెందిన మరో ఆరుగురు మద్దతిస్తే ఒక్క రాజ్యసభ సీటు గ్యారంటీగా దక్కుతుంది. అయితే, మద్దతుపై ఎంఐఎం, బీఎస్పీ చీఫ్‌లు ఇప్పటి వరకు ఎవ్వరికీ మద్దతు ప్రకటించలేదు. అదే సమయంలో, ఎన్డీయేకి 243 మందితో కూడిన అసెంబ్లీలో ఏకంగా 202 మంది ఉన్నారు. దీంతో, ఐదో సీటును దక్కించుకోవాలంటే కేవలం ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రం అవసరమవుతారు. ఆ మేరకు మద్దతును కూడగట్టడం ఎన్డీయేకు ఏమంత కష్టం కాదని పరిశీలకులు అంటున్నారు.

**రాజ్యసభకు వెళ్తున్నా..**

నామినేషన్ దాఖలు చేయడానికి ముందు, సీఎం నితీశ్ కుమార్ తాను రాజ్యసభకు వెళ్లాలనుకుంటున్నట్లు ప్రకటించారు. దీంతో, బిహార్‌కు అత్యధికంగా 20 ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఆయన సుదీర్ఘ ప్రస్థానానికి తెరపడినట్లయింది. అనంతరం ఆయన 'ఎక్స్'లో రాష్ట్రంలో ఏర్పడే కొత్త ప్రభుత్వానికి తన పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. 'రెండు దశాబ్దాలకు పైగా, మీరు నాపై నమ్మకం ఉంచారు. మద్దతిచ్చారు. ఆ బలంతోనే అంకితభావంతో సేవ చేశాను. మీ నమ్మకం, మద్దతు బిహార్ అభివృద్ధికి, రాష్ట్రానికి గౌరవాన్ని తీసుకురావడానికి అవకాశం కల్పించింది. రాష్ట్రంలో ఉభయసభలతోపాటు పార్లమెంటు ఉభయ సభలలో సభ్యుడిగా ఉండాలన్నది నా కోరిక. అందుకనుగుణంగా ఈసారి జరుగుతున్న ఎన్నికల్లో రాజ్యసభ సభ్యునిగా ప్రయాణం ప్రారంభించాలనుకుంటున్నా' అని ఎక్స్ వేదికగా ఆయన ప్రకటించారు. భవిష్యత్‌లోనూ రాష్ట్రంతో అనుబంధం కొనసాగుతుందన్నారు. కొత్త ప్రభుత్వానికి తన పూర్తి సహకారం, మార్గదర్శకత్వం ఉంటుందని పేర్కొన్నారు.

# ఉత్సాహంగా రెండో రోజు ఎన్‌జీజీవో మహిళా ఉద్యోగుల క్రీడా పోటీలు

- క్రీడా చైతన్యంతో మహిళా ఉద్యోగుల్లో నూతనోత్సాహం
- డీఎంఆర్ ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్ పోటీలకు విశేష స్పందన
- ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్



విజయవాడ, స్వర్ణసాగరం

మహిళా ఉద్యోగుల్లో క్రీడా చైతన్యాన్ని పెంపొందించి, శారీరక–మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు విధుల్లో మరింత ఉత్సాహంగా సేవలందించేలా చేయాలనే ఉద్దేశంతో ఏపీ ఎన్‌జీజీవో మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళా క్రీడా పోటీలకు ఉద్యోగుల నుంచి విశేష స్పందన లభిస్తున్నట్లు ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ మహిళా ఉద్యోగుల విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలు రెండో రోజు కూడా ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి. గురువారం విజయవాడలోని దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియంలో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించారు. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులు పెద్దసంఖ్యలో పాల్గొని పోటీలను ఉత్సాహంగా ఆడారు. పోటీలు ఉత్కంఠభరితంగా సాగి ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అదేవిధంగా గాంధీనగర్‌లోని ఎన్‌జీవో హోమ్‌లో క్యారమ్స్, వ్యాసరచన, వన్ మినిట్ మెమరీ గేమ్‌లను నిర్వహించారు. ఈ పోటీల్లో మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు. ఉద్యోగుల మధ్య స్నేహభావం, ఐక్యత, క్రీడాస్ఫూర్తి ఈ పోటీల్లో స్పష్టంగా కనిపించాయి.

ఈ సందర్భంగా ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు విధుల్లో ఎదుర్కొనే ఒత్తిడిని తగ్గించుకోవడంలో క్రీడలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని చెప్పారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా మహిళా ఉద్యోగులు పరస్పరం పరిచయాలు పెంపొందించుకొని ఐక్యతతో ముందుకు సాగేందుకు అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. మహిళా ఉద్యోగుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు ఆరోగ్యకర జీవనశైలిని అలవర్చుకునేలా చేయడం కోసం ప్రతి సంవత్సరం మహిళా దినోత్సవం సందర్భంగా ఇటువంటి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు విద్యాసాగర్ తెలిపారు. ఏపీ ఎన్‌జీజీవో మహిళా విభాగం రాష్ట్ర ఛైర్‌పర్సన్ నిర్మలకుమారి మాట్లాడుతూ షటిల్ బ్యాడ్మింటన్ సింగిల్స్‌లో 10 బ్యాచులు, డబుల్స్‌లో 15 బ్యాచులు పాల్గొన్నట్లు తెలిపారు. అదేవిధంగా వ్యాసరచన పోటీలో 60 మంది, క్యారమ్స్‌లో 70 మంది, వన్ మినిట్ మెమరీ గేమ్‌లో 150 మందికిపైగా మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నట్లు తెలిపారు. మహిళా విభాగం కన్వీనర్ పి.మాధవి మాట్లాడుతూ ఈ క్రీడాపోటీలను రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో నిర్వహిస్తున్నామని.. మహిళా ఉద్యోగుల నుంచి అనూహ్య స్పందన లభిస్తోందని తెలిపారు. క్రీడల్లో విజయం సాధించిన విజేతలకు 9వ తేదీన నిర్వహించనున్న మహిళా దినోత్సవ వేడుకల్లో అతిథుల చేతులమీదుగా బహుమతుల ప్రదానం ఉంటుందని మాధవి వివరించారు. కార్యక్రమంలో ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డీవీ రమణ, ఏపీ ఎన్‌జీజీవో మహిళా విభాగం ప్రతినిధులు కె.శివలీల, వి.శాంతిశ్రీ, బి.జానకి, ఎం.సరస్వతి, బి.విజయశ్రీ, సీహెచ్ నాగమల్లేశ్వరి, ఎస్.దివ్య, వి.సురేఖ, పి.తులసీరత్నం తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో ఆసుస్ ఎక్స్‌క్లూజివ్ స్టోర్ ప్రారంభం





స్వర్ణసాగరం విజయవాడ

ప్రముఖ టెక్ దిగ్గజం ఆసుస్ ఇండియా తన రిటైల్ నెట్‌వర్క్‌ను విస్తరిస్తూ నగరంలోని మొగల్రాజపురంలో సరికొత్త ఎక్స్‌క్లూజివ్ స్టోర్‌ను గురువారం ప్రారంభించింది. తెలుగు రాష్ట్రాల్లో ఇది ఆసుస్‌కు 18వ స్టోర్ కావడం విశేషమని తెలిపింది. 'ఆంధ్ర మాకు అత్యంత కీలకమైన మార్కెట్. ఈ కొత్త స్టోర్ ద్వారా వినియోగదారులకు మా అత్యాధునిక సాంకేతికతను మరింత దగ్గర చేస్తున్నాం" అని ఆసుస్ ఇండియా నేషనల్ సేల్స్ మేనేజర్ జిగ్నేష్ బశవర్, వైస్ ప్రెసిడెంట్ ఆర్నాల్డ్ సు పేర్కొన్నారు. ఈ కొత్త ప్రత్యేకమైన స్టోర్ 350 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉందని, విస్తారమైన పరిధిలో ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ హార్డ్‌వేర్, వివోబుక్, జెన్‌బుక్, రిపబ్లిక్ ఆఫ్ గేమర్స్ (ఆర్వీజి) ల్యాప్‌టాప్స్, గేమింగ్ డెస్క్‌టాప్స్, ఆల్–ఇన్–వన్ డెస్క్‌టాప్స్, ఉపకరణాల వంటి ఆసుస్ ఫ్లాగ్‌షిప్ ఉత్పత్తులతో సహా అందించబోతోందని తెలిపారు. ఇండియాలో తమ రిటైల్ ముద్రను విస్తరణ ప్రకటించడానికి తాము ఎంతో సంతోషిస్తున్నామని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ చాలా ముఖ్యమైన మార్కెట్‌గా ఉండగా, నగరంలో కొత్త బ్రాండ్ స్టోర్ ప్రారంభం దేశంలోని వివిధ ప్రాంతాలంతటా వినియోగదారుల సాధికారతవైపుకి అసమానమైన అనుభవంలోని తాజా ఆవిష్కరణతో కీలక అడుగు వేయడానికి కారణమౌతుందని చెప్పారు. ఒక వ్యూహాత్మక రిటైల్ విస్తరణతో, యుజర్స్‌కి మరింత ఇంటరాక్షన్ కొత్త టచ్‌పాయింట్స్‌ని సృష్టించడాన్ని కొనసాగిస్తామన్నారు.

## చర్చ లేకుండా డైవర్షన్!

స్వర్ణసాగరం అమరావతి

తిరుమల లడ్డూ ప్రసాదంపై అధికారపక్షం అసలు చర్చే జరగనివ్వలేదు. శాసనమండలిలో గురువారం కూడా తెలుగుదేశం పార్టీ సభ్యులు పదేపదే అడ్డుతగులుతూ చర్చను పక్కదారి పట్టించేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. తన కుటుంబ సంస్థ హెరిటేజ్ వ్యాపార ప్రయోజనాల కోసం కల్తీ నెయ్యి పేరుతో అత్యంత పవిత్రమైన తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని చంద్రబాబు తప్పుడు ప్రచారం చేశారని, దానిపై చర్చిద్దామంటే సభ నుంచి ఆ పార్టీ సభ్యులు పారిపోతున్నారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు ఆరోపించారు. అశ్లీల వీడియోల్లో ఉన్నది తానేనని బీఆర్ నాయుడు అంగీకరించిన తర్వాత కూడా ఆయన్ను టీటీడీ ఛైర్మన్ పదవి నుంచి తప్పించడానికి చంద్రబాబు ఎందుకు భయపడిపోతున్నారని ప్రశ్నించారు. హెరిటేజ్ అనుబంధ ఇందాపూర్ డెయిరీకి టీటీడీ నెయ్యి కాంట్రాక్టు కోసమే కల్తీ నాటకాన్ని తెరపైకి తెచ్చారని బయటపడడంతో అధికారపక్షం ఇరుకున పడిపోయింది. గురువారం తిరుమల లడ్డూపై దేవదాయ శాఖ మంత్రి ఆనం రామానారాయణ రెడ్డి స్టేట్‌మెంట్ ఇవ్వడానికి సిద్ధమవుతుండగా అడ్డుపడి అచ్చెన్నాయుడు లేచి సమస్యను పక్కదారిపట్టించేందుకు ప్రయత్నించారు. దాంతో వైఎస్సార్ కాంగ్రెస్ సభ్యులు నిరసన వ్యక్తం చేస్తూ పోడియంలోకి దూసుకు వచ్చారు. ఈ నిరసన కార్యక్రమం మధ్యనే మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి స్టేట్‌మెంట్‌ను చదివేసి మమ అనిపించారు. వైఎస్సార్‌సీపీ సభ్యుల నిరసనతో సభను ఛైర్మన్ అయిదు నిమిషాలు వాయిదా వేశారు. సభ తిరిగి ప్రారంభమైన తర్వాత కూడా అదే విధమైన పరిస్థితి కొనసాగడంతో సభను శుక్రవారానికి వాయిదా వేస్తున్నట్లు ఛైర్మన్ ప్రకటించారు.

**చర్చకు దూరంగా పలాయనం..**

కల్తీ ఆరోపణలపై చర్చిద్దామంటే అధికారపక్షం పూర్తిగా పలాయనం చిత్తగించింది. దానిపై చర్చ జరగనీయకుండా రకరకాల వాదనలతో సమస్యను డైవర్ట్ చేయడానికి ఆపసోపాలు పడుతోంది. హెరిటేజ్ వ్యాపార ప్రయోజనాల కోసం సీఎం చంద్రబాబు కల్తీ నెయ్యి ఆరోపణలు చేశారని ఆధారాలతో సహా వైఎస్సార్ కాంగ్రెస్ సభ్యులు మండలిలో నిరూపించారు. ఇందాపూర్ డెయిరీ ముసుగులో హెరిటేజ్‌కి టీటీడీ నిధులు దోచిపెట్టడానికి చేసిన ప్రయత్నాలను వివరించారు. గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు టీటీడీకి కిలో రూ.278కే నెయ్యి సరఫరా చేసిన ఇందాపూర్ డెయిరీ ఇప్పుడు ఏకంగా కిలో రూ.658 చొప్పున సరఫరా చేయడానికి కాంట్రాక్టు దక్కించుకుందని వారు పేర్కొన్నారు. ఇందాపూర్ డెయిరీ.. హెరిటేజ్ అనుబంధ సంస్థేనని ఒకసారి, కాదు.. అక్కడ హెరిటేజ్ ఉత్పత్తులు మాత్రమే తయారవుతాయని మరోసారి.. హెరిటేజ్ వెబ్‌సైట్‌ను మార్చడమే ఇందుకు నిదర్శనమని వైఎస్సార్సీపీ సభ్యులు వివరించారు.

హెరిటేజ్ ఆధ్వర్యంలో ఏఆర్, ఇందాపూర్, సంగం, ప్రీమియర్ ఆగ్రో, భోలేబాబా డెయిరీలతో ఏర్పడిన డెయిరీ సిండికేట్ గుట్టును బయటపెట్టడంతో ప్రభుత్వం దిక్కుతోచని స్థితిలోకి వెళ్లిపోయింది. ప్రభుత్వం చర్చలో పాల్గొనకపోవడమంటే హెరిటేజ్ అవినీతిని అంగీకరించినట్లేనని వైఎస్సార్ కాంగ్రెస్ సభ్యులు పేర్కొన్నారు. కల్తీ జరగలేదని సీబీఐ సిట్ చార్జిషీట్‌లో పేర్కొనడాన్ని బట్టి రాజకీయ స్వార్థం కోసమే తిరుమల శ్రీవారిని చంద్రబాబు రాజకీయాల్లోకి లాగారని ప్రజలు అర్థంచేసుకున్నారని వారు వివరించారు.

**సమాధానం చెప్పలేకే డైవర్షన్..**

రాజకీయ లబ్ధి, హెరిటేజ్ వ్యాపార ప్రయోజనాల కోసం చంద్రబాబు ఘోరమైన కుట్రచేశారని తేలిపోయింది. దానిపై ప్రశ్నిస్తుంటే ప్రభుత్వం సమాధానం చెప్పుకోలేకపోతోంది. ఏఆర్ డెయిరీ పేరుతో వచ్చిన నాలుగు ట్యాంకర్లను వెనక్కి పంపితే దాన్ని వైష్ణవి డెయిరీ పేరుతో తిరిగి రప్పించి లడ్డూ తయారీకి ఎలా వాడారని అడిగితే దానికి దేవదాయ శాఖ మంత్రి నుంచి సమాధానం లేదు. టీటీడీ బ్లాక్ లిస్టులో పెట్టిన ఇందాపూర్ డెయిరీపై సస్పెన్షన్ ఎత్తివేసింది కూడా తెలుగుదేశం పార్టీ హయాంలోనే. భోలేబాబా డెయిరీకి టెక్నికల్ క్లియరెన్స్ ఇచ్చింది కూడా చంద్రబాబే. వీటిలో దేనికీ సమాధానం చెప్పలేక కూటమి సభ్యులు వేరే అంశాలను లేవనెత్తి సభను డైవర్ట్ చేశారు.

**టీటీడీ ఛైర్మన్‌ను పదవి నుంచి తొలగించాలి..**

టీటీడీ పవిత్రతను దెబ్బతీసిన బీఆర్ నాయుడు ఛైర్మన్ పదవికి అనర్హుడు. అశ్లీల వీడియోలతో అడ్డంగా దొరికిపోయిన వ్యక్తిని ఆ పదవి నుంచి తొలగించాలని వైఎస్సార్ కాంగ్రెస్ సభ్యులు డిమాండ్ చేశారు. 'ఆ వీడియోలో తప్పేముందని.. ఆమె కుటుంబంతో 30 ఏళ్ల అనుబంధం ఉందని చెప్పారు. ఆ వీడియోలు, చంద్రబాబు, లోకేశ్, పవన్‌కళ్యాణ్‌కు బాధిత మహిళ రాసిన లేఖలపై పూర్తిస్థాయి విచారణ జరపాలి. ఈ విషయంలో చంద్రబాబు, పవన్ ఇంతవరకు స్పందించకపోవడం బాధాకరం. పవన్ నిజంగా హిందువైతే బీఆర్ నాయుడిని ఎందుకు కొనసాగిస్తున్నారో చెప్పాలి.' అని వైఎస్సార్ కాంగ్రెస్ సభ్యులు డిమాండ్ చేశారు.

## రోర్ ఈజెడ్ సిగ్మాపై ఒబెన్ ఎలెక్ట్రిక్ ఉగాది స్పెషల్ ఆఫర్

స్వర్ణసాగరం విశాఖపట్నం




భారతదేశపు అత్యంత వేగంగా ఎదుగుతున్న, పరిశోధన, అభివృద్ధిచే నడపబడుతున్న మోటార్ సైకిల్ తయారీదారు ఒబెన్ ఎలెక్ట్రిక్, ఉగాది సంబరాలను జరుపుకోవడానికి గాను తన పతాకస్థాయి మోటార్ సైకిల్ రోర్ ఈజెడ్ సిగ్మా పైన పండుగ ఆఫర్‌ని ప్రకటించింది. మార్చి నెలాఖరు వరకు పరిమిత కాలానికి ఏర్పాటు చేయబడిన ఈ పండుగ ధర, ఈ పండుగ సీజనులో అర్థవంతమైన పొదుపుతో అధునాతన సాంకేతికతను మిళితం చేస్తూ, చక్కనైన, అధిక పనితీరు, స్థిరమైన మొబిలిటీ ఎంపికతో పవిత్ర నూతన సంవత్సరాది పునఃప్రారంభాన్ని ప్రోత్సహించడానికి రూపకల్పన చేయబడింది. పండుగ ఆఫర్ క్రింద, కస్టమర్లు మొత్తంగా రూ.37,000 వరకూ ప్రయోజనాలను పొందవచ్చు. ఈ రోర్ ఈజెడ్ సిగ్మా ఇప్పుడు రూ. 1,09,999ల ప్రారంభ ధరతో లభిస్తోంది. స్పెషల్ పండుగ ఆఫర్ ధరతో పాటుగా, కస్టమర్లు ఉచిత ఐదేళ్ల/60 వేల కి.మీ. పొడిగింపు వ్యారెంటీ, అన్‌లిమిటెడ్ డేటాతో ఉచిత ఒక సంవత్సరం ఒబెన్ కనెక్ట్ యాప్ చందాను కూడా అందుకుంటారు.

## ఒక్కరు కాదు..ముగ్గురు ముద్దు

-మొదటిపేజీ తరువాయి

ప్రకటన విడుదల చేశారు. 'ఒకప్పుడు ఒకరు ముద్దు, ఇద్దరు హద్దు, ముగ్గురు వద్దు అన్నాం. ఇప్పుడు ఒకరు వద్దు, ఇద్దరు ఓకే, ముగ్గురు ముద్దు అని అంతా మాట్లాడాలి. రాష్ట్రంలో 1.5 ఉన్న సంతానోత్పత్తి రేటును 2.1కి చేర్చాల్సిన అవసరం ఉంది. దేశంలోనే తొలిసారిగా మన రాష్ట్రంలోనే జనాభా నిర్వహణ విధానం తెస్తున్నాం. ఆన్‌లైన్‌లోనూ పెడుతున్నాం. ఈ ముసాయిదా పాలసీపై రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో నెల రోజులపాటు చర్చిస్తాం. అందరి అభిప్రాయాలు తీసుకుంటాం. ఏప్రిల్ 1 నుంచి అమలు ప్రారంభిస్తాం. ప్రజాప్రతినిధులు కూడా ప్రతి చోటా దీనిపై చర్చ జరిగేలా చూడాలి' అని సూచించారు. జనాభా నిర్వహణపై ప్రతి నెలా నాలుగో శనివారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

ఇలాగే కొనసాగితే దేశాలు, రాష్ట్రాల మనుగడే కష్టం

'1997లో కుటుంబ నియంత్రణకు ప్రాధాన్యమిచ్చాం. మారుతున్న పరిస్థితుల్లో జనాభా సంరక్షణకు ప్రోత్సాహకాలు ఇస్తున్నాం. కుటుంబ నియంత్రణ కంటే జనాభా సంరక్షణ చాలా కష్టం. ఇదే పరిస్థితి కొనసాగితే దేశాలు, రాష్ట్రాల మనుగడే కష్టం. జనాభా నిర్వహణతోనే ఆరోగ్యకర, సంపన్న, సంతోషకర సమాజం సాధ్యం' అని చంద్రబాబు అన్నారు. ఇద్దరు కంటే తక్కువ పిల్లలు ఉంటే ఎన్నికల్లో పోటీకి అర్హత లేదనే పరిస్థితి త్వరలో రాబోతోందని పేర్కొన్నారు. జనాభా నిర్వహణపై చర్చించిన తొలి శాసనసభగా ఏపీ అసెంబ్లీ నిలుస్తుందని పేర్కొన్నారు. చంద్రబాబు ప్రకటనలోని ముఖ్యాంశాలు..

**అన్ని పాలసీలపై త్వరలో సమీక్ష**

కుటుంబానికి ఒక రేషన్‌కార్డు, ఒక పింఛన్, ఒక ఇల్లు అనే విధానం ఉంది. రేషన్ బియ్యంలోనూ ఎంతమంది ఉన్నా 25 కిలోలనే గరిష్ఠ పరిమితులున్నాయి. ఈ ప్రయోజనాల కోసం కుటుంబాలు విడిపోతున్నాయి.

కుటుంబ విలువల్ని కాపాడుకోవాలి. అందుకే త్వరలో పాలసీలన్నీ సమీక్షిస్తాం. కుటుంబ సభ్యులకు అనుగుణంగా ఎంతమంది ఉంటే అంతమేర ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా చూస్తాం.

రాష్ట్రంలో 67.5% సిజేరియన్ ఆపరేషన్లు జరుగుతున్నాయి. వీటిని క్రమంగా తగ్గించాలి. సురక్షిత ప్రసవం పేరుతో లగ్నాలు పెట్టుకుని ఎప్పుడు పుట్టాలో మనమే నిర్ణయించుకుంటున్నాం.

బాల్యంలోనే గర్భధారణ మరింత ప్రమాదకరమైన అంశం. రాష్ట్రంలో ఇది 8.80% ఉంది. పల్నాడు జిల్లాలో 13%పైనే. దీని నియంత్రణకు ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటాం.

గిరిజన కుటుంబాల్లో ఎక్కువ మంది సంతానం ఉన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఒక్కో కుటుంబంలో ఇద్దరు, ముగ్గురు పిల్లలు ఉన్నారు. వారు చాలా తెలివైనవారిగా తయారవుతున్నారు. అందుకే ఎంతమంది పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం ఇవ్వాలని నిర్ణయించాం.

వృద్ధుల సంరక్షణకు ప్రత్యేక వార్డులు

వృద్ధుల సంరక్షణకు ప్రతి జిల్లాలో ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేస్తాం.

ఉద్యోగులకు పదవీ విరమణకు ముందే 15 రోజులు వెల్‌నెస్ సెలవులిస్తాం.

ఆరోగ్య నిధి కింద రూ.50 వేలు అందిస్తాం.

175 సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో రెండు వారాలకోసారి ప్రత్యేక క్లినిక్స్ నిర్వహిస్తాం.

సిల్వర్ స్కిల్స్ రిజిస్ట్రీ ద్వారా 50 వేల మంది పదవీ విరమణ చేసిన నిపుణుల్ని మెంటారింగ్‌లో భాగం చేస్తాం.

## వైకాపా హయాంలో బిహార్ నుంచి ఏపీకి ఎందుకొచ్చారు?

బిహార్ క్యాడర్‌కు చెందిన మీరు వైకాపా హయాంలో ఏ అవసరంతో ఏపీకి డిప్యుటేషన్‌పై వచ్చారు?

ఏపీకి డిప్యుటేషన్‌పై వచ్చేందుకు మీకెవరు సహకరించారు? దాని వెనుక ఎవరి ప్రోద్బలమైనా ఉందా?

అప్పట్లో ఏపీ సీఐడీలో డీఐజీగా మీరు నిర్వర్తించిన విధులేంటి? ఆ విభాగంలో పోస్టింగ్ కోసం ఎవరితోనైనా సిఫార్సులు చేయించారా?

రఘురామకృష్ణరాజును అరెస్టు చేసి సీఐడీ కస్టడీలో ఉంచిన రోజు రాత్రి ప్రత్యేకంగా వైద్యుల్ని ఎందుకు పిలిపించారు? ఎవర్ని అరెస్టు చేసినా ఇలాగే వైద్యుల్ని పిలిపిస్తారా? ..అంటూ బిహార్ క్యాడర్ ఐపీఎస్ అధికారి ఎం.సునీల్‌నాయక్‌ను దర్యాప్తు బృందం ప్రశ్నించినట్లు సమాచారం. ప్రస్తుత శాసనసభా ఉపసభాపతి కె.రఘురామకృష్ణరాజును వైకాపా హయాంలో సీఐడీ కస్టడీలో చిత్రహింసలకు గురిచేసి హత్యాయత్నానికి పాల్పడ్డారనే కేసులో నిందితుడైన ఆయన ఏపీ హైకోర్టు ఆదేశాల మేరకు గురువారం విచారణకు హాజరయ్యారు. ఈ కేసు దర్యాప్తు అధికారి, విజయనగరం ఎస్పీ ఏఆర్ దామోదర్ గుంటూరులోని సీసీఎస్‌లో దాదాపు 5 గంటలపాటు ఆయన్ను ప్రశ్నించారు. కేసుకు సంబంధించిన ప్రాథమిక అంశాలపైనే ఎక్కువగా ప్రశ్నలు అడిగినట్లు తెలిసింది. సునీల్‌నాయక్ కొన్ని ప్రశ్నలకు అసంపూర్తిగా, మరికొన్నింటికి అరకొరగా, మొక్కుబడిగా సమాధానాలివ్వగా, ఇంకొన్నింటికి మౌనం వహించినట్లు సమాచారం. ఎవరి ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు?: 'బిహార్ నుంచి ఏపీకి డిప్యుటేషన్‌పై ఎప్పుడొచ్చారు? వచ్చాక సీఐడీలో డీఐజీగా ఎప్పుడు చేరారు? ఎవరి ఫిర్యాదు మేరకు రఘురామకృష్ణరాజుపై కేసు నమోదు చేశారు?' అని దర్యాప్తు అధికారి అడగ్గా వాటన్నింటికీ పొడిపొడిగా సమాధానాలిచ్చినట్లు సమాచారం. రఘురామకృష్ణరాజును హైదరాబాద్‌లో అరెస్టు చేసి గుంటూరులోని సీఐడీ ప్రాంతీయ కార్యాలయానికి తరలించిన తర్వాత, అక్కడికి వైద్యుల్ని ఎందుకు పిలిపించారని అడగ్గా.. దాటవేత ధోరణిలో జవాబులిచ్చినట్లు తెలిసింది. ఈ కేసు దర్యాప్తు చేస్తుంటే మీ ప్రమేయం వెలుగుచూసిందని, అందుకే నిందితుడిగా చేర్చామని దర్యాప్తు అధికారి చెప్పగా.. ఎఫ్ఐఆర్‌లో ముందు తన పేరు లేదని, దురుద్దేశపూరితంగా ఇరికించారని సునీల్‌నాయక్ జవాబిచ్చినట్లు సమాచారం. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 వరకూ విచారణ: సునీల్‌నాయక్ తన న్యాయవాదులతో కలిసి గురువారం ఉదయం 9.55 గంటలకు గుంటూరులోని సీసీఎస్‌కు చేరుకున్నారు. పోలీసులు న్యాయవాదుల్ని లోపలికి అనుమతించలేదు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ విచారణ కొనసాగింది.

swarna sagaram_Swarna sagaram.qxd 3/5/2026 10:44 PM Page 1



# ఉనుగుంటపాలెం గ్రామంలో 4 చేతి నీటి పంపులకు మరమ్మత్తులు

కోట స్వర్ణసాగరం మార్చి 5

కోట మండలం ఉనుగుంటపాలెం గ్రామంలో కోట మండలం ఎంపీడీఓ దిలీప్ కుమార్ నాయక్ ఆదేశాలుతో ఆర్డబ్ల్యూఎస్ ఏ.ఈ అరవింద్ ఆధ్వర్యంలో మరమ్మత్తులకు గురైన 4 చేతి బోరు పంపులను గురువారం బోర్ మెకానిక్ రవి తమ సిబ్బందితో మరమ్మత్తులు చేసి బోరులను వాడుకలోకి తెచ్చారు. ఈసందర్భంగా ఎంపీడీఓ దిలీప్ కుమార్ నాయక్ మాట్లాడుతూ గ్రామీణ నీటి సరఫరా పారిశుధ్య శాఖ చేతి పంపుల మరమ్మత్తుల కార్యక్రమం (క్రాష్ ప్రోగ్రామ్)లో భాగంగా రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు త్రాగునీటి సమస్యలను నివారించుటకు ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగానే చేతి బోరు పంపులను బాగుచేయటం జరిగిందన్నారు.ఈనేపథ్యంలో ఉనుగుంటపాలెం గ్రామ ప్రజలు ఎంపీడీఓ దిలీప్ కుమార్ నాయక్, ఆర్డబ్ల్యూఎస్ ఏ.ఈ అరవింద్ లకు కృతజ్ఞతలు తెలిపారు.



# సమాజంలో బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టాలి

## -జడ్జి బి. రూపశ్రీ

కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 05

సమాజంలో బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టాలని, ఇది ఒక దురాచారమని కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,జడ్జి బి రూపశ్రీ స్పష్టం చేశారు.బాల్య వివాహ రహిత భారతదేశం కోసం బాల్య వివాహ నిర్మూలన కు 100రోజుల జాతీయ ప్రచార కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాలు నిర్మూలనకు కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ,ఆంధ్రప్రదేశ్ మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రూపొందించిన హెల్ప్ లైన్ నంబర్ ల ప్రచార గోడ పత్రికను కోర్టు ఆవరణలో జడ్జి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ చిన్న వయసులో వివాహం పిల్లల భవిష్యత్తును, ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని, చట్టాన్ని ఉల్లంఘించి పెళ్లిళ్లు జరిపితే కఠిన శిక్షలు,జరిమానాలు తప్పవని వారు హెచ్చరించారు. బాల్య వివాహ నిరోధక చట్టం--2006, పోక్సో చట్టం--2012 ప్రకారం ఇవి నేరమని ఆమె పేర్కొన్నారు. బాల్య వివాహ నిర్మూలన కు 100రోజుల జాతీయ ప్రచార కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహ ముక్త్ భారత్ నినాదంతో నల్సా ఆదేశాల మేరకు రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సౌజన్యంతో లైన్ డిపార్ట్మెంట్, స్వచ్ఛంద సంస్థల సహకారంతో బాల్య వివాహాల నిర్మూలనకు కనిగిరి కోర్టు పరిధిలోని గ్రామాలలో పాఠశాల, కాలేజిలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, పారాలీగల్ వాలంటీర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## SVK ఫంక్షన్ హాల్ నూతన ప్రారంభోత్సవంలో పాల్గొన్న దద్దాల



కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 05.

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో గల కొత్తూరు మాగుంట సర్కిల్ వద్ద దాసరి మల్లికార్జున ఎస్వీకే ఫంక్షన్ హాల్ నూతన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పార్టీ నాయకులతో కలిసి గురువారం కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు. దాసరి మల్లికార్జున కు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి ఆల్ ది బెస్ట్ అని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో షేక్ అబ్దు ల్ గఫార్, మడతల కస్తూరిరెడ్డి,సూరసాని మోహన్ రెడ్డి,గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,పులి శాంతి,తమ్మనేని సుజాత, పోలక సిద్ధారెడ్డి,దాసరి మురళి,సిరుప గోవర్ధన్ రెడ్డి, అచ్చాల శ్రీనివాసరెడ్డి,డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి,సైకం ఏడుకొండలు రెడ్డి,ముల్లంగి శ్రీహరి రెడ్డి,శ్రీరామ సతీష్, దాసరి మాలాద్రి, షేక్ ఖాసీం వలి,ఎకుల వెంకట సుబ్బా రెడ్డి,గోడి నారాయణరెడ్డి,సిద్దపరెడ్డి వెంకటనర్సారెడ్డి ,బిరం కృష్ణారెడ్డి ,దేవర వెంకటేశ్వర్లు,మిట్ట రమేష్ రెడ్డి,నాలి వెంకటేశ్వర్లు, డబ్బు కొట్టు రవికుమార్,తమ్మినేని కొండారెడ్డి పాల్గొన్నారు.

# ప్రజల ఫిర్యాదులపై తక్షణ స్పందన.. పనుల నాణ్యతపై అబ్దుల్ గఫార్ దృష్టి





కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 05

ప్రజల నుంచి అందిన ఫిర్యాదులపై తక్షణ స్పందనగా కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను షేక్ అబ్దుల్ గఫార్ గురువారం స్వయంగా పరిశీలించారు. సాయి నగర్, రాజీవ్ నగర్ ప్రాంతాల్లో జరుగుతున్న రహదారి, డ్రైనేజ్ తదితర పనుల పురోగతిని ఆయన సమీక్షించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అభివృద్ధి పనులు చేపట్టేటప్పుడు స్థానిక ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటిస్తూ, నిర్దేశిత గడువులో పూర్తి చేసి ప్రజలకు ఉపయోగంలోకి తీసుకురావాలని సూచించారు. పనులు పూర్తయిన తర్వాత మళ్లీ మరమ్మతులు అవసరం లేకుండా దృఢంగా నిర్మాణం చేయాలని పేర్కొన్నారు.పనుల పురోగతిపై అధికారులతో చర్చించి, అవసరమైన చోట తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చైర్మన్ వెంట ఏఈలు మాధవ్, కోటేశ్వరరావు, మున్సిపల్ కార్యదర్శి షంషీర్ తదితరులు పాల్గొన్నారు.స్థానికులు తమ సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం కోరగా, సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటామని ఆయన హామీ ఇచ్చారు.

# ”నిబద్ధతతో నిర్వహిస్తున్న “కామాక్షి పొదుపు మహిళా సంఘం”





## తమ సంఘంపై ఆరోపణలు అర్థరహితం తీవ్రంగా ఖండించిన గ్రూప్ సభ్యులు

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మార్చ్ 5

మండలంలోని ఈదూరు గ్రామంలో కామాక్షి మహిళా సంఘంపై సభ్యురాలు కవిత చేసిన ఆరోపణలను కామాక్షి గ్రూప్ సంఘ సభ్యులు ఖండించారు. ఈ నేపథ్యంలో గురువారం సంఘ సభ్యులు మీడియా సమావేశం నిర్వహించి రుణాల వ్యవహారాలపై తమ వాదనను వెల్లడించారు.సభ్యులు మాట్లాడుతూ, తమ సంఘంలోని సభ్యురాలు ఎన్. పద్మావతి గత డిసెంబర్లో శ్రీనిధి ద్వారా రూ.50 వేల రుణం తీసుకున్న విషయం సంఘ సభ్యులకు ముందుగానే తెలిసినదేనని తెలిపారు. ఆ రుణానికి సంబంధించిన సంతకాలు కూడా సభ్యుల సమక్షంలోనే జరిగినట్లు పేర్కొన్నారు. ఈ వ్యవహారాన్ని వివాదంగా చూపించడం సరైంది కాదని అన్నారు.అలాగే సభ్యురాలు కవిత కూడా శ్రీనిధి ద్వారా రూ.75 వేల రుణం తీసుకోవడంతో పాటు బ్యాంకు అనుసంధాన రుణంగా రూ.1.80 లక్షలు పొందిన విషయం సభ్యులందరికీ తెలిసినదేనని వివరించారు. ఈ లావాదేవీలు సంఘ సభ్యుల అవగాహనతోనే జరిగినట్లు తెలిపారు.ఇటీవల వెలువడిన ఆరోపణల వల్ల సంఘంపై అనవసర అపోహలు ఏర్పడ్డాయని, వాస్తవ పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని సభ్యులు పేర్కొన్నారు. సంఘంలో చిన్నపాటి అభిప్రాయ భేదాలు ఉన్నప్పటికీ అవి పరస్పర చర్చల ద్వారానే పరిష్కరించుకునే దిశగా ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు.సభ్యురాలు పద్మతో సీసీఎల్ రుణం విషయమై జరిగిన ఫోన్ సంభాషణను కూడా ఈ సందర్భంగా సభ్యులు వివరించారు. ఆ సమయంలో సభ్యురాలు కవిత ఫోన్ చేసి రూ.2 లక్షల సీసీఎల్ రుణం అవసరమని తెలిపినట్లు చెప్పారు. అనంతరం సుధీర్ ఫోన్ తీసుకుని అదే విషయంపై మాట్లాడినట్లు వెల్లడించారు. ఈ విషయాన్ని సంఘ సభ్యులకు తెలియజేస్తానని పద్మ చెప్పినట్లు తెలిపారు.గ్రామ వీఓఏ ఆలపాక సుధా మాట్లాడుతూ, తాను దాదాపు పదేళ్లుగా వీఓఏగా పనిచేస్తున్నానని తెలిపారు. ఈదూరు గ్రామంలోని మహిళా సంఘాలు సాధారణంగా సజావుగా కొనసాగుతున్నాయని చెప్పారు. చిన్నపాటి సమస్యలు ఉన్నా త్వరలోనే ఏపీఎం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి చర్చించి పరిష్కరిస్తామని వెల్లడించారు.ఈ సమావేశంలో ఎన్. పద్మావతి, చాముండేశ్వరి, కల్పన, శ్రావణి, శాంతమ్మ, పద్మ తదితర సభ్యులు పాల్గొన్నారు.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# చింతపూడి కోటమ్మ కుటుంబానికి మద్దాలి చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం



కోట స్వర్ణసాగరం మార్చి 5

మద్దాలి చారిటబుల్ ట్రస్ట్ తరపున కోట శ్యామసుందరపురంలో మృతి చెందిన చింతపూడి కోటమ్మ కుటుంబానికి గురువారం 5000 రూపాయల ఆర్థిక సహాయం చేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ 2026 సంవత్సరం జనవరి ఒకటవ తేదీ నుండి మద్దాలి సర్వోత్తమ రెడ్డి ద్వారా తామంతా సభ్యులుగా ట్రస్ట్ ప్రారంభించడం జరిగిందని ఈ ట్రస్ట్ ద్వారా ప్రస్తుతానికి కోట పంచాయతీ పరిధిలో ఎవరైనా పేద కుటుంబాల్లో వ్యక్తి చనిపోతే 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేస్తున్నామని తెలిపారు.భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడుతూ సేవా కార్యక్రమాలు చేపట్టే పరిధిని విస్తరిస్తూ ముందుకు సాగుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు తీగల సురేష్ బాబు తూపిలి రాధాక్రిష్ణారెడ్డి,మర్రి అనీల్, తిరువీధుల నాగార్జున,నందం మోహన్,బండారు క్రిష్ణయ్య, ముసునూరు మునిరాజా తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా కు విశేష పూజలు

## ఉభయకర్తలుగా బొడ్డు పెంచలయ్య, సుబ్బమ్మ, ఉమామహేశ్వరరావు

స్వర్ణ సాగరం ఓజిలి మార్చి 05:





మానమాల సాయిబాబా మందిరంలో మందిర నిర్మాణకర్తలు ఉచ్చూరు హరనాథ్ రెడ్డి, శోభారాణి దంపతులు సాయిబాబాకు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం కాగడా హారతి సాయినాథుని మేల్కొల్పి కాగడా హారతితో పూజలను ప్రారంభించారు. ఆలయ శాశ్విత నిర్మాణకర్తలు కట్టా విష్ణువర్ధన్ రెడ్డి, సాయి సుజన రెడ్డి గోత్రనామాలపై పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సాయిబాబాకు అభిషేకాలు, హారతులు పట్టి వినాయకస్వామి, దత్తాత్రేయ స్వామి, శివునికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సాయినాథుని పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. మానమాల గ్రామానికి బొడ్డు పెంచలయ్య, సుబ్బమ్మ, కుమారుడు ఉమామహేశ్వరరావు లు ఉభయకర్తలుగా వ్యవహరించి 300 మంది భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించారు. సాయంత్రం ధూప్ హారతితో సాయినాథునికి పూజలు చేశారు. రాత్రి పల్లకి ఉత్సవం వైభవంగా నిర్వహించారు. సేజ్ హారతి నిర్వహించి భక్తులకు సాయిబాబా దర్శనం కల్పించి తీర్థప్రసాదాలను వితరణ చేశారు.

# గుడిమల్లంలో శుద్ధ జల యంత్రానికి భూమిపూజ...



ఏర్పేడు,స్వర్ణసాగరం మార్చి 5

గుడిమల్లం నందు వెలసిన శ్రీ పరశురామేశ్వర స్వామి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం తాగునీటి కోసం శుద్ధ జల యంత్రం ఏర్పాటు చేయడానికి భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. పెంచలకోనలోని శ్రీ మాతృదేవి విశ్వశాంతి ఆశ్రమం అధినేతలు విజయ్ భరత్, విజయ్ గోకుల్, విజయ్ సౌమ్య ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.దేవస్థానానికి వచ్చే భక్తుల కోరిక మేరకు శుద్ధమైన తాగునీరు అందుబాటులో ఉండేలా ఈ శుద్ధ జల యంత్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆలయ అధికారులు, ఆశ్రమ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తలకు ఆరోగ్య పరీక్షలు...

ఎర్పేడు,స్వర్ణసాగరం మార్చి 5




ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఐసీడీఎస్ శాఖ పీడీ వసంతా భాయ్ సమక్షంలో రేణిగుంట ప్రాజెక్ట్ ఏర్పేడు--3 సెక్టార్‌కు చెందిన అంగన్వాడీ కార్యకర్తలకు పాపానా యుడు పేట పీహెచ్‌సీ వద్ద హెల్త్ చెకప్‌లు నిర్వహించారు.ఈ సందర్భంగా పాపానా యుడు పేట అంగన్వాడీ కేంద్రాన్ని అధికారులు సందర్శించి అక్కడి కార్యకలాపాలను పరిశీలించారు. అంగన్వాడీ కార్యకర్తలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ద్వారా పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు మరింత మెరుగైన సేవలు అందించవచ్చని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో పీడీ వసంతా భాయ్, నోడల్ ఆఫీసర్ వాసంతి, సీడీపీఓ కే. కృష్ణవేణి, సూపర్వైజర్ కే. అనిత వాణి, సీహెచ్ఓ రాజేశ్వరి, హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎం సిబ్బంది, పీహెచ్‌సీ సిబ్బంది మరియు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

swarna sagaram_Swarna sagaram.qxd 3/5/2026 10:44 PM Page 2



# శ్రీకాళహస్తి రూరల్ పోలీస్ స్టేషన్‌లో కొత్త సీ ఐ గా జి. ఇబ్రహీం బాధ్యతలు

స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి రూరల్ పోలీస్ స్టేషన్‌లో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. గురువారం నాడు జి. ఇబ్రహీం సీఐగా బాధ్యతలు స్వీకరించారు, ఈ ప్రాంతంలో శాంతి భద్రతలను కాపాడడంలో కీలక పాత్ర పోషించనున్నారు. ఆయన రాకతో, స్థానిక ప్రజల భద్రతకు, సంక్షేమానికి మరింత ప్రాధాన్యత లభిస్తుందని అందరూ ఆశిస్తున్నారు. గతంలో పనిచేసిన సీఐ నాగరాజు శ్రీకాళహస్తి టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ కాగా, ఆయన స్థానంలో ఇబ్రహీం బాధ్యతలు చేపట్టారు. ఈ పరిణామం పోలీసు శాఖలో సాధారణ బదిలీలలో భాగంగా జరిగింది.కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సీఐ ఇబ్రహీం, శ్రీకాళహస్తి రూరల్ మండల ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజల సహకారం లేకుండా శాంతి భద్రతలను పటిష్టంగా అమలు చేయడం కష్టమని ఆయన స్పష్టం చేశారు. "మండల ప్రజలు శాంతి భద్రతల పట్ల పూర్తిస్థాయిలో సహకరించాలి. పోలీసు శాఖకు మీ మద్దతు చాలా అవసరం," అని ఆయన నొక్కి చెప్పారు. ప్రజల భాగస్వామ్యం ద్వారానే నేరాలను అరికట్టడం, శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పడం సాధ్యమవుతుందని ఆయన వివరించారు. గ్రామాల్లో ఏదైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగినా, అనుమానాస్పద వ్యక్తులు సంచరించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తే, నేరాలు గణనీయంగా తగ్గుతాయని ఆయన అభిప్రాయపడ్డారు.ఎటువంటి సమస్యలు ఎదురైనా ప్రజలు నిర్భయంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయవచ్చని



సీఐ ఇబ్రహీం హామీ ఇచ్చారు. "మీకు ఎలాంటి కష్టం వచ్చినా, ఎటువంటి సమస్య ఎదురైనా ధైర్యంగా పోలీస్ స్టేషన్‌కు రండి. మీ ఫిర్యాదులను స్వీకరించి, సత్వర న్యాయం అందించేందుకు మా వంతు కృషి చేస్తాం," అని ఆయన భరోసా ఇచ్చారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, పిల్లలు, బలహీన వర్గాల ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని ఆయన పిలుపునిచ్చారు. వారి భద్రతకు, న్యాయానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఫిర్యాదుదారుల గోప్యతకు ప్రాధాన్యత ఇస్తామని, ఎటువంటి బెదిరింపులకు భయపడకుండా ముందుకు రావాలని ఆయన సూచించారు. పోలీస్ స్టేషన్ తలుపులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయని, స్నేహపూర్వక వాతావరణంలో సమస్యలను పరిష్కరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఆయన వివరించారు. సైబర్ నేరాలు, మోసాలు వంటి ఆధునిక నేరాలపై కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కాల్స్ లేదా మెసేజ్‌లకు స్పందించవద్దని ఆయన హెచ్చరించారు.గత సీఐ నాగరాజు శ్రీకాళహస్తి టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఆయన రూరల్ సీఐగా అందించిన సేవలను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. నాగరాజు తన పదవీ కాలంలో మండలంలో శాంతి భద్రతలను కాపాడటంలో కీలక పాత్ర పోషించారు. ఆయన బదిలీతో, టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కొత్త బాధ్యతలను స్వీకరించనున్నారు. ఈ బదిలీలు పోలీసు శాఖలో సాధారణ పరిపాలనా ప్రక్రియలో భాగంగా జరుగుతుంటాయి.ఇదిలా ఉండగా, శ్రీకాళహస్తి టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న నాగార్జున రెడ్డి వీఆర్ (స్వచ్ఛంద పదవీ విరమణ)కు వెళ్లినట్లు సమాచారం. ఆయన సుదీర్ఘకాలం పాటు పోలీసు శాఖలో సేవలందించి, ఇప్పుడు స్వచ్ఛందంగా పదవీ విరమణ పొందారు. ఆయన సేవలను పోలీస్ శాఖ గుర్తు చేసుకుంటుంది. నాగార్జున రెడ్డి వీఆర్ తీసుకోవడం వల్ల ఏర్పడిన ఖాళీని భర్తీ చేసేందుకు తగిన చర్యలు తీసుకోనున్నారు. ఈ పరిణామాలు పోలీసు శాఖలో పునర్వ్యవస్థీకరణకు దారితీస్తున్నాయి. కొత్త సీఐ ఇబ్రహీం, నాగరాజు బదిలీ, నాగార్జున రెడ్డి వీఆర్ వంటి పరిణామాలు శ్రీకాళహస్తి పోలీసు వ్యవస్థలో మార్పులకు సంకేతంగా నిలుస్తున్నాయి. ప్రజలకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో ఈ మార్పులు జరుగుతున్నాయని అధికార వర్గాలు తెలిపాయి. కొత్త సీఐ ఇబ్రహీం నాయకత్వంలో శ్రీకాళహస్తి రూరల్ మండలంలో శాంతి భద్రతలు మరింత పటిష్టంగా ఉంటాయని స్థానిక ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఆయన అనుభవం, నిబద్ధత ఈ ప్రాంత అభివృద్ధికి దోహదపడతాయని నమ్ముతున్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో హైరర్ గోడౌన్ దగ్ధం రూ 40 లక్షలు నష్టపోయామన్న బాధితులు



తోటపల్లి గూడూరుస్వర్ణ సాగరం మార్చ్ 5

మండలం లోనితోటపల్లి గ్రామానికి చెందిన నరసింహారావు హైరర్ గోడౌన్ గురువారం వేకువన మూడు గంటల సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా కాలిపోయినట్లు మీడియాకు వివరించారు. తమ పక్కింటి విద్యుత్ సర్వీసు లైన్ బ్రేక్ కావడంతో విద్యుత్తు రవ్వలు తమ గోడౌన్ పై పడడంతో పూర్తిగా కాలిపోయినట్లు తెలిపారు.. ఫైర్ ఇంజన్ రావడంతో చల్లార్చడం జరిగిందన్నారు. ఈ కారణంగా దాదాపు రూ 40 లక్షలు నష్టం వాటిల్లినట్లు తెలిపారు గత 40 సంవత్సరాలుగా హైరర్ షాప్ ద్వారా జీవనం సాగిస్తున్నామని ప్రస్తుతం ఈ కారణంగా తీవ్రంగా నష్టపోయినట్లు బాధితుడు తెలిపారు తనకు నష్టపరిహారం ఇచ్చేలా చూడాలని ప్రాధేయపడ్డారు

## పోర్ట్ లో కృష్ణపట్నం గ్రామస్తుల దుకాణాలను పరిశీలించిన రాగాల



ముత్తుకూరు.. స్వర్ణ సాగరం

అదానీ కృష్ణపట్నం పోర్ట్ వెస్ట్ గేటు వద్ద జీవనోపాధి కోసం పోర్టు వారు అనుమతితో రేకులతో,పట్టలతో దుకాణాలను ఏర్పరచుకొని వ్యాపారం చేసుకుంటున్న గ్రామస్తులను శుక్రవారం కృష్ణపట్నం గ్రామ ఉపసర్పంచ్ రాగాల వెంకటేశ్వర్లు పరిశీలించారు. వ్యాపారం ఎలా ఉంది ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని ఆరా తీశారు. ఎండాకాలం, వర్షాకాలంలో ఎండకి, వానకి ఇబ్బందులు పడుతున్నామని పోర్ట్ వారితో మాట్లాడి శాశ్వత దుకాణాలు ఏర్పాటు చేయాలని రాగాల ను కోరిన గ్రామస్తులు. అదానీ ఫౌండేషన్ వారితో మాట్లాడి తక్షణమే మీకు దుకాణాలను నిర్మించాలని విజ్ఞప్తి చేస్తానని గ్రామస్తులకు మాట ఇచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉప సర్పంచ్ రాగాల వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు.

## "స్నేహశీలి ప్రభాకర్ రెడ్డి" "పరిణితి చెందిన నేత"

### కుటుంబాన్ని పరామర్శించి నివాళులర్పించిన మాజీ ఎంపీ ఆదాల



ఇందుకూరుపేట స్వర్ణ సాగరం మార్చి 5

గూడూరు ప్రభాకర్ రెడ్డిస్నేహశీలి పరిణితి చెందిన రాజకీయ నేత అని మాజీ ఎంపీ ఆదాలప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారుులికోవూరు నియోజకవర్గం, ఇందుకూరుపేట మండలం, కోమరిక గ్రామానికి చెందిన మండల వైసీపీ సీనియర్ నాయకులు గూడూరు ప్రభాకర్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో, గురువారం కోమరిక గ్రామంలోని వారి స్వగృహానికి వెళ్లి స్వర్గీయ ప్రభాకర్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకుప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈయనతో పాటు పరామర్శించిన వారిలోలి వైసీపీ సీనియర్ నాయకులు మావులూరు శ్రీనివాసులురెడ్డి బట్టేపాటి నరేంద్ర రెడ్డి , గొల్లపల్లి విజయ్ కుమార్ మరియు స్థానిక నాయకులు ఉన్నారు

## వాగు పోరం బోకు స్థలంలో పట్టాలివ్వండి.

### సర్వే నెంబర్ 262 కల భూమిలో పేదోళ్లకి పట్టాలివ్వండి

బైరెడ్డిపల్లి స్వర్ణ సాగరం మార్చి05:-





రోడ్డు విస్తరణ నేపథ్యంలో చీలశీపల్లి గ్రామానికి చెందిన అంగన్వాడీ భవనం,ప్రభుత్వ పాఠశాల భవనం విస్తరణ కొరకు వెళ్లిపోతున్నది.కావున సంభందిత అధికారులు చొరవ చూపి గ్రామశీలో నెలకొన్న లోటును అధికమించాలని చీలశీపల్లి గ్రామస్థులు తహశీల్దార్ కార్యాలయం బాట పట్టి వారి గోడును అర్జీ రూపంలో తహశీల్దార్ ప్రసన్న కుమార్ కు విన్నవించారు. ఈ సందర్భంగా ఎం ఆర్ ఓ మాట్లాడుతూ ప్రాథమికంగా కొలతలు చేపట్టారు. అధికారికంగా వివరాలు వచ్చిన తరువాత మీకు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. హామీ తో వెను తిరిగి గ్రామస్థులు మీడియా ముందు వారి సమస్యను వివరించారు.పలమనేరు కు వెళ్లే జాతీయ రహదారి పక్కన సర్వే నెంబర్ 262 లో సుమారు17 ఎకరాల 72 సెంట్ల స్థలం ఉన్నది.కొన్ని ఏళ్లుగా వారి అధీనంలోనే ఉన్నది.ఈ స్థలంలో పేదోళ్లకి ఇల్లు,ప్రభుత్వ భవనాలు నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చీలశీపల్లి గ్రామస్థులు పాల్గొన్నారు.

## రోడ్డు గుంతలమయం - ప్రజలకు నరకయాతన

ముత్తుకూరు..స్వర్ణ సాగరం

మండల పరిధిలోని కృష్ణపట్నం పోర్టు మనుబోలు బైపాస్ దాటుకొని మిట్టపాలెం వెళ్లే రహదారి పూర్తిగా గుంతలమయంగా మారి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు గురిచేస్తుంది. రోడ్డు పక్కనే పామాయిల్ ఫ్యాక్టరీలు ఉండడంతో ఆయిల్ ట్యాంకర్లు నిత్యం రాకపోకలు సాగిస్తున్నారు. ఆ కారణంగా రోడ్లపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రతిరోజూ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు ఈ రహదారులపై ప్రయాణించడం కష్టసాధ్యంగా మారింది. అత్యవసర సమయంలో అంబులెన్స్ సైతం సకాలంలో చేరలేని పరిస్థితి నెలకొంది. వర్షాకాలంలో వర్షపు నీరు గుంతల్లో నిలిచిపోవడంతో ప్రమాదాల సంఖ్య పెరుగుతున్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలువురు ద్విచక్ర వాహనదారులు జారి గాయపడిన ఘటనలు చోటుచేసుకున్నాయి. రాత్రి వేళల్లో గుంతలు కనిపించక ప్రమాదాలు మరింత ఎక్కువగా జరుగుతున్నాయి. వాహనాల మరమ్మత్తుల ఖర్చులు పెరిగిపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రోడ్లను మరమ్మత్తు చేసి ప్రజలకు ఉపశమనం కల్పించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. తాత్కాలిక ప్యాచ్ వర్క్ కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.



## ప్రతి ఉత్సవానికి స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు వినియోగించుకుంటాం

### మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో వీరి సేవలు ప్రశంసనీయం - ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్



స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి: ఫిబ్రవరి 15 నుండి 23వ తేదీ వరకు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో నిర్వహించిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా అశేషంగా తరలివచ్చిన భక్తులకు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అందించిన సేవలు ప్రశంసనీయమని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ తెలిపారు.దేవస్థానం పరిపాలన భవనంలోని చైర్మన్ కార్యాలయంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ సభ్యులకు ఆయన ప్రశంసా పత్రాలను అందజేశారు.గత 31 సంవత్సరాలుగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ భక్తులకు సేవలందించడం అభినందనీయమని అన్నారు.భవిష్యత్తులో కూడా శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరిగే అన్ని ఉత్సవాలకు స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలను వినియోగించుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రోవర్ జిల్లా కార్యాలయ కమిషనర్ టి. రమేష్ బాబు, స్కౌట్ మాస్టర్లు ఎస్.కె. అజారుద్దీన్, సుబ్రహ్మణ్యం, వెంకటేష్, గైడ్ కెప్టెన్ జ్యోతి, స్కౌట్స్ అండ్ గైడ్స్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ షిరిడి సాయిబాబాకు ప్రత్యేక పూజలు

మనుబోలు, స్వర్ణ సాగరం :



గ్రామంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నప్రసాద సమర్పణ కార్యక్రమం చేశారు. అర్చకులు శశి కుమార్ శర్మ పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమాలకు ఉభయ దాతలుగా బండేపల్లి గ్రామానికి చెందిన మేకల పెద్ద రాజయ్య, జయమ్మ దంపతులు వీరి కుమారుడు మేకల యోగేశ్వరరావు, రాధిక దంపతులు వీరి కుటుంబ సభ్యులు వ్యవహరించారు.. ఈ పూజలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ప్రభుత్వ డైట్, పల్లిపాడు నందు సైకాలజిస్ట్ నగేష్ గెస్ట్ లెక్చర్

ఇందుకూరుపేట స్వర్ణ సాగరం మార్చి 5






మండలం లోనిపల్లిపాడులో గల ప్రభుత్వ డైట్ నందు ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఛాత్రోపాధ్యాయులకు హైదరాబాద్ కు చెందిన ప్రముఖ కౌన్సెలింగ్ సైకాలజిస్ట్, మోటివేషనల్ స్పీకర్, లైఫ్ స్కిల్స్ కోచ్ బట్లపెనుమర్తి నగేష్ గారిచే స్ట్రెస్ మేనేజ్మెంట్ పై అతిథి ఉపన్యాసం నిర్వహించబడినట్లు ఇన్చార్జి ప్రిన్సిపాల్ వి.అక్కిరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా సైకాలజిస్ట్ నగేష్ మాట్లాడుతూ కౌమార దశ మరియు ఉత్తర కౌమార దశల్లో ఉన్న విద్యార్థులు ముఖ్యంగా ఎదుర్కొనే వివిధ రకాల సమస్యలకు పరిష్కారాలు సూచించడం, యువతీయువకులకు ఈ వయసులో అనుభవానికొచ్చే చదువు, ఉద్యోగం, బంధువులు, స్నేహితులు, సమాజం మొదలగు అంశాలకు సంబంధించిన పలు సమస్యలకు సలహాలు ,సూచనలు అందజేయడం సైకాలజిస్ట్ ల బాధ్యత అని,ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని, విద్యార్థులు ఎవరూ ఏ సమయంలో కూడా తొందరపాటు నిర్ణయాలు తీసుకోరాదని, తల్లిదండ్రులను,సహోదరులను దృష్టిలో ఉంచుకుని,చెడు అలవాట్లకు దూరంగా ఉండి, చదువుపైనే దృష్టి నిలపాలని పేర్కొన్నారు.అలాగే లలిత జువలర్స్ వారి డబ్బులు ఎవరికీ ఊరికే రావు అనే కాప్షన్ వ్రాసింది తానేనని చెప్పారు. ఈ కార్యక్రమంలో డైట్ సీనియర్ సైన్సు అధ్యాపకురాలు వి.రాధారాణి, సైకాలజీ లెక్చరర్ డాక్టర్ బి.శ్రీనివాసులు, సీనియర్ ఉపన్యాసకులు కె.విజయచంద్ర, అధ్యాపకులు యు.యస్.రఘుకుమార్,యమ్.పద్మజ, బి.సంపూర్ణ, కె.వి.రామయ్య,ఎస్.కే ముతహర్ సుల్తానా, టి.ఉమామహేశ్వరి, కార్యాలయ సూపర్నెంట్ యమ్.మేరీ ప్రసూన, ఛాత్రోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు

swarna sagaram_Swarna sagaram.qxd 3/5/2026 10:44 PM Page 3



# శ్రీకాళహస్తిలో పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో అద్భుతంగా సాగిన శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమము





## : మానవత్వానికి మారుపేరుగా నిలిచిన సేవ

స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి పట్టణం, ఆధ్యాత్మికతకు, సేవా కార్యక్రమాలకు నిలయంగా మరోసారి నిరూపితమైంది. ముఖ్యంగా, జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ ఉన్నత ఆశయాలను, ప్రజలకు సేవ చేయాలనే తపనను నిజం చేస్తూ, స్థానికంగా పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో జరిగిన శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం విశేషంగా ప్రజలను ఆకట్టుకుంది. ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వద్ద, జనసమ్మర్ధం అధికంగా ఉండే ప్రాంతంలో, ఎంతో నిబద్ధతతో, అంకితభావంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇది 78వ వారపు అన్నదానం కావడం విశేషం. ప్రతి వారం క్రమం తప్పకుండా అన్నదానం చేయడం, అది కూడా ఇంత పెద్ద ఎత్తున, ఎందరో ఆకలి తీర్చడం నిజంగా అభినందనీయం. పవన్ కళ్యాణ్ ఆశయాలను కేవలం మాటల్లో కాకుండా, చేతల్లో చూపించడానికి జనసేన నాయకులు ఎంతగానో కృషి చేస్తున్నారు అనడానికి ఈ కార్యక్రమం ఒక గొప్ప ఉదాహరణ.ఈ అన్నదాన కార్యక్రమం కేవలం అన్నం పెట్టడం మాత్రమే కాదు, ఆకలితో ఉన్నవారికి ఆత్మీయతను, గౌరవాన్ని అందించడం. జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు కలిసికట్టుగా పనిచేశారు. ప్రతి ఒక్కరి ముఖంలోనూ సేవాభావం, సంతృప్తి స్పష్టంగా కనిపించాయి. ముఖ్యంగా, పేట బ్రదర్స్ గా పిలువబడే పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి ఈ కార్యక్రమానికి వెన్నెముకగా నిలిచారు. వారి నాయకత్వ పటిమ, సేవా నిరతి ప్రశంసనీయం. వీరితో పాటు, ప్రదీప్ కుమార్, మనీ, నవీన్, ముని చంద్ర, చందు రాజా వంటి యువ నాయకులు కూడా ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. వీరంతా ఆహారాన్ని వడ్డించడంలో, ప్రజలను పలకరించడంలో, కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు. వారి చిరునవ్వులు, ఆప్యాయ పలకరింపులు అన్నం తినడానికి వచ్చిన వారికి కేవలం శారీరక ఆకలిని తీర్చడమే కాకుండా, మానసిక సంతృప్తిని కూడా కలిగించాయి.ఈ కార్యక్రమం కేవలం పురుషులకే పరిమితం కాలేదు. జనసేన వీర మహిళలు కూడా ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. పేట శారద, నారాయణ గాయత్రి, బత్తెమ్మ వంటి వీర మహిళలు తమ వంతు కృషిని అందించారు. వారు ఆహార పదార్థాల పంపిణీలో, పరిశుభ్రతను పాటించడంలో, ఆహారం సిద్ధం చేయడంలో సహాయపడ్డారు. వారి ఉత్సాహం, నిబద్ధత అందరికీ ఆదర్శప్రాయం. మహిళలు కూడా సమాజ సేవలో ఎంత చురుకుగా పాల్గొంటారో ఈ కార్యక్రమం రుజువు చేసింది.శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నదానం అనేది ఒక సంప్రదాయంగా మారింది శ్రీకాళహస్తిలో. పేట బ్రదర్స్ దీనిని ఒక ఉద్యమంలా నిర్వహిస్తున్నారు. ప్రతి వారం, నిర్దేశించిన సమయానికి, నిర్దేశించిన ప్రదేశంలో ఈ అన్నదాన కార్యక్రమం జరుగుతుంది. వేలాది మంది ప్రజలు, పేదలు, నిరుపేదలు, బస్టాండ్ ప్రయాణికులు, కార్మికులు ఈ అన్నదానం ద్వారా లబ్ధి పొందుతున్నారు. రుచికరమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని అందించడం ద్వారా నిర్వాహకులు తమ సేవా నిరతిని చాటుకున్నారు. ఈ కార్యక్రమం నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా, చక్కటి ప్రణాళికతో ముందుకు సాగింది. ఆహారం నాణ్యత, పరిమాణం, పరిశుభ్రత విషయంలో నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.పవన్ కళ్యాణ్ ఆశయాలలో ముఖ్యమైనది సామాజిక సేవ, పేదల పట్ల ప్రేమ. ఈ కార్యక్రమం పవన్ కళ్యాణ్ ఆశయాలకు అద్దం పడుతుంది. జనసేన పార్టీ కేవలం రాజకీయ పార్టీగా కాకుండా, ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువవుతుంది అని ఈ కార్యక్రమం స్పష్టం చేస్తుంది. స్థానికంగా ప్రజల్లో పార్టీ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయి.మొత్తంగా, శ్రీకాళహస్తిలో పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో జరిగిన శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం కేవలం ఒక అన్నదానం మాత్రమే కాదు, అది మానవత్వానికి, సేవాభావానికి, సామాజిక బాధ్యతకు ప్రతీక. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు. భవిష్యత్తులో కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని, మరెందరో ఆకలి తీర్చాలని ఆశిద్దాం. ఇది సమాజంలో సానుకూల మార్పునకు నాంది పలుకుతుంది అనడంలో సందేహం లేదు.

# పని ప్రపంచంపై అవగాహన యాత్ర

## – ప్రీ–వోకేషనల్ ఎక్స్‌పోజర్ విజిట్



మనుబోలు, స్వర్ణ సాగరం :

తరగతి గది అభ్యాసానికి, వాస్తవ ప్రపంచ పని వాతావరణానికి మధ్య వారధిగా ప్రీ–వోకేషనల్ ఎక్స్‌పోజర్ విజిట్ పనిచేస్తుందని ప్రధానోపాధ్యాయులు పి.అమూల్యకుమారి అన్నారు. స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం 6వ తరగతి నుంచి 8వ తరగతి విద్యార్థులను చదువుకునే వయసులోనే భవిష్యత్తుకు అవసరమైన వృత్తి విద్యా నైపుణ్యాలు చేరువకు ఉన్నత విద్యకు చేరుకునే సరికి వారిలో నైపుణ్య స్థాయిలు పెంచడం ద్వారా ఏకోర్సునైనా ఎంచుకునేలా నెల్లూరు జిల్లాలోని కోవూరులో ఉన్న ప్రభుత్వ ఐటిఐ కళాశాలను విద్యార్థులు సందర్శించారు. వారిలో అవగాహన కొరకువివిధ రకాల వృత్తులు, పరికరాలు, పదార్థాలు పని ప్రక్రియల గురించి విద్యార్థులకు ప్రాథమిక పరిజ్ఞానాన్ని ఉపాధ్యాయులు అందించారు. ఈ కార్యక్రమంలో వి. మంజువాణి, కిరణ్ వేణి, రామ్ గోపాల్, తదితరులు పాల్గొన్నారు

# గురు దక్షిణామూర్తి సన్నిధిలో దేవస్థానం ఈవోగా చార్జి తీసుకున్న బి.కే. వెంకటేశులు







స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నూతన కార్యనిర్వాహణాధికారిగా స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ బి.కే. వెంకటేశులు బాధ్యతలు స్వీకరించారు.గురువారం ఆయన కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తి చేరుకుని శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆయనకు సాదర స్వాగతం పలికి అంతరాలయ దర్శనం, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేశారు.అనంతరం గురు దక్షిణామూర్తి సన్నిధిలో బి.కే. వెంకటేశులు దేవస్థానం ఈవోగా అధికారికంగా చార్జి తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, బోర్డు సభ్యులు నాగరాజు, రాఘవయ్య, డీఈఓ ఎన్.ఆర్. కృష్ణారెడ్డి, ప్రోటోకాల్ ఏఈఓ మోహన్, ఏఈఓ హేమామాలిని, ఏఈఓ లోకేష్ బాబు, పర్యవేక్షకులు నాగభూషణం, రవి, ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్, పురోహితులు అర్ధగిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలపై కరుణించండి- పరిహారం ఇప్పించండి

## సీనియర్ దళిత నేత యాగాని బెన్ని



పెళ్లకూరు స్వర్ణసాగర్ మార్చి 5.

పరిశ్రమకు రహదారి నిర్మాణం కోసం తీసుకున్న పేదల భూములకు సంబంధించి నిర్వాసితులకు పరిహారం ఇప్పించాలని సీనియర్ దళిత నేత యాగాన్ని బెన్ని జిల్లా ఉన్నతాధికారులను కోరారు. గురువారం పెళ్ళకూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. పునపాక రెవెన్యూలో సర్వే నంబర్ 460–1 బి, 452–4, 470–3లో ఉన్న 2.78 ఎకరాలు పేదల భూములను2004లో గ్రీన్ పానెల్ పరిశ్రమకు వెళ్లే రోడ్డు కోసం తీసుకోవడం జరిగిందన్నారు. అయితే నిర్వాసితులకు మాత్రం పరిహారం చెల్లించడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారు. అటు అధికారులు, ఇటు పాలకులు దళిత పేదలపై జాలి చూపకుండా పరిహారం చెల్లించడంలో 12 సంవత్సరాలుగా జాప్యం చేస్తున్నట్లు ఆరోపించారు. పరిశ్రమకు వాహనాల రాకపోకల కోసం పేదల భూముల్లోశాశ్వతంగా బీటీ రోడ్డు వేయించిన అధికారులు పాలకులు పేదలకు పరిహారం ఇప్పించడంలో తగిన చొరవ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై పలమార్లు నిరసనలు, ఆందోళనలు చేసినప్పటికీ ప్రభుత్వ అధికారులు పేదలపై కనికరించకుండా జాప్యం చేయడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి నిర్వాసితులకుపూర్తి స్థాయి పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# వైకాపా పార్టీ నియోజకవర్గ పరిశీలకుల నూతన నియామకాలు


స్వర్ణ సాగరం,సూళ్లూరుపేట మార్చ్ 05 :





వైకాపా అధిష్టాన అధ్యక్షుడు ఆదేశాలతో తిరుపతి జిల్లాలోని సూళ్లూరుపేట,సత్తివేడు నియోజకవర్గాల నూతన పరిశీలకులను నియమిస్తూ వైయస్సార్ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు. ప్రస్తుత సూళ్లూరుపేట మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డిను సత్యవేడు నియోజకవర్గ పరిశీలకులుగా,సూళ్లూరుపేట నియోజకవర్గ పరిశీలకులుగా బిరుదవోలు శ్రీకాంత్ రెడ్డి లను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ ఆదేశాలతో వైయస్సార్ పార్టీ కార్యాలయం ఉత్తర్వులను జారీ చేసింది.ఈ కొత్త బాధ్యతలను సమర్థవంతంగా పార్టీకు సేవలను అందిస్తారని ఆశిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం బాధ్యతలను అప్పజెప్పిందన్నారు తెలిపారు.ఈ నియామకం పార్టీకి మరింత శక్తి,ఉత్సాహాన్ని నింపుతుందని స్థానిక పార్టీ, నాయకులు,నేతలు,కార్యకర్తలు,ఊహిస్తున్నారు.ఈ నేపథ్యంలో దబ్బల శ్రీమంత్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో సదరు నిర్ణయాలకు కట్టుబడి పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి వెన్నంటే నడుస్తూ,ఈ కొత్త బాధ్యతలతో సమర్థవంతంగా పార్టీకు సేవలను అందిస్తానని పార్టీ అధిష్టానం ఆశిస్తూ ఈ నూతన బాధ్యతలను కేంద్ర కార్యాలయం సత్తివేడు నియోజకవర్గం బాధ్యతలను అప్పజప్పిందని తెలిపారు.పార్టీ అధిష్టాన నమ్మకాన్ని ఓమ్ము చేయకుండా కృషి చేస్తామని నూతన సత్యవేడు నియోజకవర్గ వైయస్సార్ పార్టీ పరిశీలకులు దబ్బల శ్రీమంత్ రెడ్డి తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో సి సి కెమెరాలు ఏర్పాటు చేయండి



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం. మార్చి 5

బంగారుపాళ్యం మండల పరిధిలోని గుంతూరు ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లను ధ్వంసం చేస్తున్న ఆకతాయుల కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వ అధికారిలకు మనవి బంగారుపాళ్యం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు భాష్యం వంశీ కృష్ణ కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంతూరు ప్రభుత్వ పాఠశాలలో తరచూ గోడలు దూకి ఇలా పిల్లలు వాడుకునే మరుగుదోడ్లను తాళలు వేసున్న కూడా తాలాళ్ళను విరగొట్టి మళ్ళీ లోపల ఇలా ధ్వంసం చెయ్యడం చాలా దారుణం, పాపం ప్రభుత్వం అన్నీ విధాలా ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట పాఠశాలలకు ధీటుగా ఉండాలని పలువిధాల అభిరుద్ధి కార్యక్రమాలు చేస్తున్న కూడా కొంతమంది గ్రామాల్లో గల ఉన్మాధులు ఇలాంటి చెర్యలు చెయ్యడం చాలా దారుణం. మన గుడిని మనమే కూల్చుకున్నట్లుంది ఇలాంటి చేష్టలు. దయచేసి ఇక మీద ప్రభుత్వ పాఠశాలల్లో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయవల్సిందిగా ప్రభుత్వాన్ని విన్నవించుకుంటున్నానని ఇలాంటి దారుణమైన పనులు ప్రభుత్వ పాఠశాలల్లో చేసేవాళ్ళు ఒకసారి ఆలోచించండి, అది అందరి గుడి అని తెలుసుకోండి

# పాఠశాల అభివృద్ధికి గిరిధర్ రెడ్డి ఉదార విరాళం

## రూ.3.50 లక్షలు అందజేత -- విద్యాభివృద్ధికి సహకారం



ఏర్పేడు స్వర్ణసాగరం మార్చి 5:

ఏర్పేడు మండలం పంగూరు జిల్లా పరిషత్ హైస్కూల్ అభివృద్ధికి సామాజిక సేవకుడు, ఆలయ ధర్మకర్త గంగులపూడి గిరిధర్ రెడ్డి ఉదారంగా ముందుకొచ్చారు. తన సొంత నిధుల నుంచి రూ.3.50 లక్షలను పాఠశాల అభివృద్ధి కోసం విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన విరాళాన్ని అధికారులకు అందించారు.గ్రామీణ ప్రాంతాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో ఈ సహాయం అందిస్తున్నట్లు గిరిధర్ రెడ్డి తెలిపారు. పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపడితేనే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించగలరని ఆయన పేర్కొన్నారు. సమాజంలోని దాతలు కూడా విద్యాభివృద్ధి కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు.పాఠశాలలో అవసరమైన సౌకర్యాల కల్పన, అభివృద్ధి పనుల కోసం ఈ నిధులను వినియోగించనున్నట్లు పాఠశాల నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా గిరిధర్ రెడ్డి విద్యాభివృద్ధికి చూపిన దాతృత్వాన్ని గ్రామస్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు. పల్లం స్కూల్ అభివృద్ధికి ఒక 1 లక్ష సహాయం కూడా ప్రకటించారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఇప్పటికే మొత్తం రూ.4.50 లక్షల సహాయం అందించిన గిరిధర్ రెడ్డి సేవలను స్థానికులు ప్రశంసించారు. గ్రామీణ విద్యాభివృద్ధికి ఆయన చేస్తున్న సేవలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయని పలువురు పేర్కొన్నారు.

# ఆబోతులా అరవడం అచ్చన్నకు తగదు



వైకాపా రాష్ట్ర అధికార ప్రతినిధి చిందేపల్లి.....

పెళ్ళకూరు స్వర్ణసాగరం మార్చ్ 5.

విధానసభలో గౌరవప్ర దంగా వ్యవహరించాల్సిన మ ంత్రి అచ్చన్నాయుడు సభ చైర్మన్ పై ఆబోతుల రంకేలు వేయడం తగదు అని వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి చిందేపల్లి మధుసూ దన్ రెడ్డి అన్నారు. గురు వారం పుల్లూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. లౌకిక భారతదేశంలో ప్రతి పౌరుడు ఇష్టమైన మతాన్ని ఆచరించడం రాజ్యాంగ నిబంధనలలో భాగమన్నారు. అయితే మంత్రి అచ్చన్నాయుడు కుల మతాలను ఉద్దేశించి ఆబోతుల రంకేలు వేయడం దుర్మార్గమన్నారు. కూటమి నేతలంతా ప్రతి విషయాన్ని రాజకీయం చేస్తూ వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. గడిచిన 20 నెలల కూటమి పాలనలో అభివృద్ధిని పట్టించుకోకుండా పొద్దస్తమానం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పైన లేనిపోని ఆరోపణలు చేయడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. భారత రాజ్యాంగం ప్రకారం ఏ మతాన్ని అయినా స్వీకరించే హక్కు ఉందని, కానీ కూటమి నాయకులు క్రైస్తవులను, ముస్లింలను తక్కువ చేసి వ్యవహరిస్తుండడం రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారని గుర్తు చేశారు. ఆంబోతుల వ్యవహరించిన మంత్రి అచ్చం నాయుడు తీరును ఖండిస్తూ తక్షణమే ఆయనను పదవి నుండి తొలగించి పార్టీ సభ్యత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# "ఉద్యమి స్ఫూర్తితో" "1000" సభ్యత్వాలను చేర్పించిన వీర మహిళ ఏఎంసి డైరెక్టర్ గుమ్మినేని సర్వత్ర ప్రశంసలు

వెంకటాచలం స్వర్ణసాగరం మార్చి 5




ఉద్యమి స్ఫూర్తితో సర్వేపల్లి నియోజకవర్గంలో 1000 సభ్యత్వాలను పూర్తిచేసి అందరి ప్రశంసలు పొందుతున్న ఏఎంసీ డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు జనసేన పార్టీ నేతలకు వీర మహిళలకు ఆదర్శంగా నిలిచారు రాష్ట్ర ఉపము ఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో సర్వేపల్లి నియోజకవర్గం బొబ్బేపల్లి సురేష్ నాయుడు సారథ్యంలో గుమ్మినేని వాణి భవాని నాయుడు గత సంవత్సరంలో నియోజకవర్గంలో 500 పూర్తి చేసి ప్రస్తుతం ఈ సంవత్సరం 1000 పూర్తి చేయగలిగారు. గత నెల 26 నుంచి మార్చ్ 10 వరకు ఈ సభ్యత్వం కొనసాగుతుందని తెలిపారు. ఈ సభ్యత్వం ద్వారా ప్రమాద బీమా తో పాటు రాజకీయ చైతన్యం లభిస్తుందని తెలిపారు. సభ్యత్వ తెలిపారురకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు 988 59 73 941 ,73 8246 99 66

# పట్టణ పోలీస్ స్టేషన్లో పోక్సో కేసు నమోదు

## లైంగిక దాడికి పాల్పడిన కామాంధుడు

రేణిగుంట స్వర్ణ సాగరం మార్చి 05



రేణిగుంట అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికపై లైంగిక దాడి జరిగిందని రేణిగుంట అర్బన్ సిఐ జయచంద్ర వాట్సాప్ గ్రూప్ లో ప్రెస్ నోట్ ను బుధవారం విడుదల చేశారు. బాలికకు పరిచయమున్న వ్యక్తి ఆమెకు మాయ మాటలు చెప్పి బెదిరింపులకు గురిచేసి లైంగిక దాడి చేసినట్లు ప్రాథమికంగా నిర్ధారించారని ప్రకటనలో పేర్కొన్నారు. బాధిత బాలిక ప్రస్తుతం తిరుపతి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు నిందితునిపై పోక్సో, సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి అరెస్ట్ చేయడానికి చర్యలు చేపట్టినట్లు ప్రకటనలో తెలిపారు. కేసును అత్యంత ప్రతిష్టాత్మకంగా విచారించి బాధితురాలికి న్యాయం జరిగేలా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ ప్రకటనలో వివరించారు. నిందితుని వివరాలను పోలీసులు గోప్యంగా ఉంచారు.

# పరుగుల వరదతో ఫైనల్లోకి

**టి20 ప్రపంచకప్‌లో తుది పోరుకు భారత్**

**సెమీస్‌లో 7 పరుగులతో ఇంగ్లండ్‌పై గెలుపు**

**మళ్లీ చెలరేగిన సంజు సామ్సన్**

**బెతెల్ శతకం వృథా**

**ఆదివారం న్యూజిలాండ్‌తో ఫైనల్**

భారత జట్టు స్కోరు 253 పరుగులు... ఇందులో 18 ఫోర్లు, 19 సిక్సులు.. వరల్డ్ కప్ చరిత్రలో ఏ జట్టూ కూడా ఇంత లక్ష్యాన్ని ఛేదించలేదు. ఇక గెలుపు లాంఛనమే, ఫైనల్ చేరడం ఖాయమనే అనిపించింది. కానీ ఇంగ్లండ్ కూడా ఏమాత్రం తగ్గలేదు. భారీ స్కోరును చూసి బెదిరిపోకుండా ఆ జట్టు కూడా 21 ఫోర్లు, 15 సిక్సలతో ఆఖరి వరకూ పోరాడింది... కానీ అదృష్టవశాత్తూ టీమిండియా అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. పరుగుల వరద పారిన ఈ మ్యాచ్‌లో చివరకు 7 పరుగులతో సూర్యకుమార్ బృందం గట్టెక్కింది. గత మ్యాచ్ తరహాలోనే సంజు సామ్సన్ మరో అద్భుత ఇన్నింగ్స్‌తో జట్టును నడిపించగా... ఇంగ్లండ్ తరఫున జాకబ్ బెతెల్ శతకం జట్టును గెలిపించేందుకు సరిపోలేదు. చివర్లో కట్టుదిట్టమైన మన బౌలింగ్ భారత్‌ను ఫైనల్‌కు చేర్చింది. టి20 వరల్డ్ కప్‌ను నిలబెట్టుకున్న తొలి జట్టుగా నిలిచేందుకు ఇక ఒకే ఒక్క విజయం భారత్‌కు కావాలి. ఆదివారం ఆఖరి సమరంలో న్యూజిలాండ్‌తో అమీతుమీ తేల్చుకోవడమే టీమిండియాకు మిగిలింది.

ముంబై: టి20 వరల్డ్ కప్‌ను నిలబెట్టుకునే ప్రయత్నంలో భారత జట్టు ఒకే ఒక్క అడుగు దూరంలో నిలిచింది. వరుసగా రెండోసారి మన టీమ్ తుది పోరుకు అర్హత సాధించింది. గురువారం వాంఖెడే మైదానంలో హోరాహోరీగా సాగిన రెండో సెమీఫైనల్ సమరంలో 7 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌ను ఓడించి భారత్ ఫైనల్లోకి అడుగు పెట్టింది. టాస్ గెలిచిన ఇంగ్లండ్ ఫీల్డింగ్ ఎంచుకోగా, ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 253 పరుగులు చేసింది.'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' సంజు సామ్సన్ (42 బంతుల్లో 89; 8 ఫోర్లు, 7 సిక్సలు) మెరుపు బ్యాటింగ్‌తో చెలరేగగా... శివమ్ దూబె (25 బంతుల్లో 43; 1 ఫోర్, 4 సిక్సలు), ఇషాన్ కిషన్ (18 బంతుల్లో 39; 4 ఫోర్లు, 2 సిక్సలు) కీలక పరుగులు సాధించారు.

అనంతరం ఇంగ్లండ్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 246 పరుగులు చేసి ఓడిపోయింది. జాకబ్ బెతెల్ (48 బంతుల్లో 105; 8 ఫోర్లు, 7




సిక్సలు) సెంచరీతో పోరాడినా జట్టుకు ఓటమి తప్పలేదు. ఆదివారం అహ్మదాబాద్‌లో జరిగే ఫైనల్లో న్యూజిలాండ్‌తో భారత్ తలపడుతుంది. భారత్, కివీస్ మధ్య టి20 వరల్డ్ కప్ ఫైనల్ జరగడం ఇదే తొలిసారి.

**పోటీ పడి సిక్సర్లు బాది...**

ఓపెనర్ అభిషేక్ శర్మ (9) మరోసారి విఫలమైనా... సామ్సన్, ఇషాన్ భాగస్వామ్యంతో భారత్ దూసుకుపోయింది. ఆర్చర్ తొలి ఓవర్లో వరుసగా 4, 6 కొట్టిన సామ్సన్ అతని రెండో ఓవర్లో కూడా 2 ఫోర్లు, సిక్స్ బాదాడు. మరోవైపు ఇషాన్ కూడా మూడు ఫోర్లు కొట్టడంతో పవర్‌ప్లే ముగిసేసరికి స్కోరు 67 పరుగులకు చేరింది. డాసన్ ఓవర్లో భారీ సిక్స్‌తో 26 బంతుల్లో సామ్సన్ అర్ధ సెంచరీ పూర్తి చేసుకోగా, స్యామ్ కరన్ ఓవర్లో ఇద్దరూ కలిసి 20 పరుగులు రాబట్టారు.

రెండో వికెట్‌కు 45 బంతుల్లో 97 పరుగులు జోడించిన తర్వాత ఎట్టకేలకు ఇషాన్‌ను రషీద్ అవుట్ చేశాడు. అయితే స్పిన్‌ను సమర్థంగా ఎదుర్కొనే వ్యూహంతో బ్యాటింగ్‌లో ముందుగా దూబేను పంపిన భారత్ ఫలితం రాబట్టింది. రషీద్ ఓవర్లో 2 భారీ సిక్సలతో అతను చెలరేగాడు. ఆ తర్వాత ఆర్చర్ ఓవర్లో మరో రెండు సిక్సలు బాదిన సామ్సన్ మరింత దూకుడుగా ఆడే ప్రయత్నంలో వెనుదిరిగాడు. సూర్యకుమార్ (11) ఎక్కువసేపు నిలవలేకపోగా, ఒవర్టన్ ఓవర్లో హార్దిక్ పాండ్యా (12 బంతుల్లో 27; 3 ఫోర్లు, 2 సిక్సలు) మూడు ఫోర్లు కొట్టాడు. ఆర్చర్ వేసిన 19వ ఓవర్లో తిలక్ వర్మ (7 బంతుల్లో 21; 3 సిక్సలు) ఏకంగా మూడు భారీ సిక్సర్లతో రెచ్చిపోయాడు. 20వ ఓవర్లో పాండ్యా మరో 2 సిక్సలు కొట్టడంతో స్కోరు 250 దాటింది. ఆఖరి 5 ఓవర్లలో భారత్ 76 పరుగులు సాధించడం విశేషం.

**టాపార్డర్ విఫలం...**

భారీ లక్ష్య ఛేదనలో ఇంగ్లండ్ ఆరంభంలోనే ఫిల్ సాల్ట్ (5) వికెట్ కోల్పోయింది. జోస్ బట్లర్ (17 బంతుల్లో 25; 4 ఫోర్లు, 1 సిక్స్), హ్యారీ బ్రూక్ (7), టామ్ బాంటన్ (17) కూడా ఎక్కువసేపు నిలవలేకపోయారు. అయితే బెతెల్ మాత్రం పోరాటపటిమ కనబర్చాడు. బుమ్రా బౌలింగ్‌లో సిక్స్ కొట్టిన అతను వరుణ్ చక్రవర్తి ఓవర్లో వరుసగా 6, 6, 6 బాదడం విశేషం. పాండ్యా ఓవర్లోనూ అతను వరుసగా సిక్స్, ఫోర్ కొట్టాడు. మరోవైపు విల్ జాక్స్ (20 బంతుల్లో 35; 4 ఫోర్లు, 2 సిక్సలు) కూడా బెతెల్‌కు సహకరించాడు. వీరిద్దరు ఐదో వికెట్‌కు 39 బంతుల్లో 77 పరుగులు జోడించారు. జాక్స్ అవుటైన తర్వాత స్యామ్ కరన్ (18)తో కలిసి గెలిపించేందుకు బెతెల్ తీవ్రంగా ప్రయత్నించాడు. అయితే ఆఖరి 5 ఓవర్లలో 69 పరుగులు చేయాల్సిన దశలో రెండు ఓవర్లు వేసిన బుమ్రా 14 పరుగులు మాత్రమే ఇవ్వడంతో మ్యాచ్ భారత్ వైపు మళ్లింది.

45 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్న బెతెల్... శివమ్ దూబె వేసిన చివరి ఓవర్ తొలి బంతికి రనౌట్ కావడంతో ఇంగ్లండ్ ఆశలు కోల్పోయింది. తర్వాతి ఐదు బంతుల్లో ఆర్చర్ (19 నాటౌట్) మూడు సిక్సలు బాదినా లాభం లేకపోయింది.

**17 ఓవర్ల వరకు ఇంగ్లండ్‌దే పైచేయి...**

దాదాపు అసాధ్యమైన లక్ష్యమే అయినా ఇంగ్లండ్ పూర్తిగా తడబడలేదు. వికెట్లు పడుతున్నా పరుగుల వేగం మాత్రం తగ్గించలేదు. ఇరు జట్ల ఇన్నింగ్స్‌లను పోలిస్తే 17 ఓవర్లు ముగిసేసరికి ఇంగ్లండ్‌దే పైచేయిగా ఉంది. 10 ఓవర్లలో స్కోర్లు 119, 119తో సమంగా ఉండగా 15 ఓవర్లలో 177, 185తో ఇంగ్లండ్ ముందంజలో ఉంది. 17 ఓవర్లలో 205/4, 209/5తో వారిదే పైచేయి. అయితే చివరి 3 ఓవర్లు తేడా చూపించాయి. ఆర్చర్ వేసిన 19వ ఓవర్లో తిలక్ కొట్టిన 3 సిక్సలు కీలకంగా మారాయి. దూబే వేసిన ఆఖరి ఓవర్లో 30 పరుగులు కాపాడుకోవాల్సి వచ్చింది కాబట్టి భారత్ బతికిపోయింది. మరికొన్ని పరుగులు తక్కువగా ఉన్నా కష్టమయ్యేది.

**సామ్సన్ క్యాచ్ వదిలేసి...**

గత మ్యాచ్ తరహాలో ఈసారి కూడా సామ్సన్ దూకుడైన బ్యాటింగ్‌తో చెలరేగిపోయాడు. అయితే అతనికి ఈసారి అదృష్టం కూడా కలిసి వచ్చింది. సామ్సన్ 15 పరుగుల వద్ద ఉన్నప్పుడు ఆర్చర్ బౌలింగ్‌లో మిడాన్ వద్ద కెప్టెన్ బ్రూక్ అతి సునాయాస క్యాచ్ వదిలేశాడు. దానికి ఇంగ్లండ్ ఫలితం అనుభవించింది. క్యాచ్ చేజారడమే కాదు, ఈ క్షణం బౌలింగ్, ఫీల్డింగ్‌లో ఇంగ్లండ్ లయను బాగా దెబ్బ తీసింది. అప్పటి వరకు పరిస్థితి నియంత్రణలోనే ఉన్నా ఆ తర్వాత భారత్ పరుగుల వరద మొదలైంది. ఈ క్యాచ్‌ను బ్రూక్ పట్టి ఉంటే పరిస్థితి భిన్నంగా ఉండేదేమో. లైఫ్ లభించిన తర్వాత సామ్సన్ 36 బంతుల్లో 74 పరుగులు బాదాడు.

**ఆ ఒక్క ఓవర్లోనే...**

భారత్ ఇన్నింగ్స్‌లో ఆటగాళ్లంతా ఏ బౌలర్‌ను వదలకుండా ప్రతీ ఓవర్లో బౌండరీలతో చెలరేగారు. అయితే జాక్స్ వేసిన ఒక్క 14వ ఓవర్ మాత్రమే దీనికి మినహాయింపు. ఈ ఓవర్లో ఒక్క బౌండరీ కూడా ఇవ్వకుండా 7 పరుగులే ఇచ్చిన జాక్స్ తొలి బంతికే సామ్సన్ వికెట్ తీశాడు.

**అక్షర్ అదరహో...**

మైదానంలో అక్షర్ పటేల్ ఫీల్డింగ్ భారత్ విజయంలో కీలకపాత్ర పోషించింది. ముందుగా సులువైన క్యాచ్ అందుకొని సాల్ట్ వెనుదిరిగేందుకు కారణమైన అక్షర్ ఆ తర్వాత అసాధారణ క్యాచ్‌తో బ్రూక్‌ను వెనక్కి పంపాడు. బుమ్రా వేసిన తొలి బంతికే బ్రూక్ షాట్ ఆడగా బంతి ఫీల్డర్లపై నుంచి వెళ్లిపోయినట్లుగా అనిపించింది. కానీ పాయింట్ నుంచి అక్షర్ వెనుదిరిగి చాలా దూరం పరుగెత్తాడు. బంతి కిందకు పడిపోతున్న దశలో చేతులూ పూర్తిగా చాపి అందుకున్న అతను నేలపై పడినా పట్టు కోల్పోలేదు. అనంతరం కీలక దశలో బౌండరీ వద్ద పరుగెడుతూ వచ్చి జాక్స్ క్యాచ్‌ను అందుకున్న అతను పట్టు కోల్పోయి బౌండరీ దాటుతున్నట్లు అనిపించిన సమయంలో దూబే వైపు విసిరాడు. ఈ క్యాచ్‌తో మ్యాచ్ పూర్తిగా భారత్ వైపు మొగ్గింది. 5 టి20 ప్రపంచకప్ నాకౌట్ మ్యాచ్‌ల్లో 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు గెల్చుకున్న ఐదో భారత క్రికెటర్ సంజు సామ్సన్. గతంలో యువరాజ్ సింగ్ (2007లో ఆస్ట్రేలియాపై సెమీఫైనల్లో), ఇర్ఫాన్ పఠాన్ (2007లో పాకిస్తాన్‌పై ఫైనల్లో), విరాట్ కోహ్లి (2014లో దక్షిణాఫ్రికాపై సెమీఫైనల్లో; 2024లో దక్షిణాఫ్రికాపై ఫైనల్లో), అక్షర్ పటేల్ (2024లో ఇంగ్లండ్‌పై సెమీఫైనల్లో) ఈ ఘనత సాధించారు.

## బిజినెస్

### బజాజ్ ఫైనాన్స్ స్టాక్ దూకుడు..

### భారీ లాభాల్లో ట్రేడింగ్




భారతదేశంలో ప్రముఖ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీ బజాజ్ ఫైనాన్స్ షేరు నేడు స్టాక్ మార్కెట్‌లో సానుకూలంగా ట్రేడ్ అవుతోంది. ఉదయం 11:41 గంటల సమయానికి ఈ షేరు క్రితం ముగింపు ధర 945.10 తో పోలిస్తే దాదాపు 0.97% (రూ. 9.11) పెరిగి రూ. 954.20 వద్ద కొనసాగుతోంది. మార్కెట్ గమనంలో ఈ స్టాక్ పటిష్టమైన స్థితిని ప్రదర్శిస్తోంది. ప్రస్తుతం కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 5,96,238 కోట్లుగా ఉండగా, ఈ రంగంలో మార్కెట్ క్యాప్ పరంగా బజాజ్ ఫైనాన్స్ మొదటి స్థానంలో (ఖీజీనిని 1) కొనసాగుతుండటం విశేషం. కంపెనీ యొక్క ఇతర కీ మెట్రిక్స్ గమనిస్తే, దీని పి.ఇ (ఖఇ) రేషియో 33.09 గాను, షేరుకు వచ్చే ఆదాయం (ఇఖూ) 28.98 గాను ఉన్నాయి. ఈ స్టాక్ యొక్క 52 వారాల గరిష్ట ధర రూ. 1,102 కాగా, కనిష్ట ధర రూ. 821 గా నమోదైంది. అదనంగా, కంపెనీ 2.92% డివిడెండ్ యీల్డ్‌ను కలిగి ఉంది. ఇన్వెస్టర్లు బజాజ్ ఫైనాన్స్ యొక్క ఫండమెంటల్స్, టెక్నికల్ ఇండికేటర్లను పరిశీలిస్తూ మార్కెట్ కదలికలను నిశితంగా గమనిస్తున్నారు. ఈ కారణంతో బజాజ్ ఫైనాన్స్ షేర్లు స్టాక్ మార్కెట్లో సానుకూలంగా ట్రేడ్ అవుతున్నాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

### అమెజాన్‌లో మరోసారి లేఆఫ్‌లు..

### రోబోటిక్స్ టీమ్‌పై వేటు




ప్రముఖ ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్‌లో లేఆఫ్‌లు కొనసాగుతున్నాయి. ఈసారి రోబోటిక్స్ విభాగంలోని ఉద్యోగులపై వేటు పడింది. సుమారు 100 మంది వైట్‌కాలర్ ఉద్యోగులపై ప్రభావం పడినట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులను ఉటంకిస్తూ 'రాయిటర్స్' తన కథనంలో పేర్కొంది. ఈ ఏడాది జనవరిలో 16 వేల మంది ఉద్యోగులను అమెజాన్ తొలగించింది. మరిన్ని తొలగింపులు ఉంటాయని అప్పట్లోనే సంకేతాలు ఇచ్చింది. అందులోభాగంగానే ఇప్పుడు తాజా లేఆఫ్‌లు చేపట్టింది. ఇందులోభాగంగా అమెజాన్ గోదాముల్లో పనిని ఆటోమేషన్ చేసేందుకు రోబోలను డిజైన్ చేసే టీమ్‌పై వేటు పడింది. కస్టమర్లకు మెరుగైన సేవలందించేందుకు తమ టీమ్‌ను ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటామని అమెజాన్ ఓ ప్రకటనలో పేర్కొంది. అయితే ఎంతమందిని తొలగించిందీ పేర్కొనకుండా లేఆఫ్‌లను ధ్రువీకరించింది. వేర్‌హౌస్‌లో కార్మికులకు సాయపడేందుకు రోబోటిక్ విభాగమైన బ్లూ జే.. గతేడాది అక్టోబర్‌లో రోబోలను ప్రదర్శించింది. అయితే, ఇది ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కావడంతో ఈ ఏడాది జనవరిలో వీటి తయారీని నిలిపివేసింది. ఈ నేపథ్యంలోనే ఉద్యోగుల కోతలను ప్రకటించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగ ప్రవేశం, ఖర్చుల తగ్గింపులో భాగంగా గతేడాది అక్టోబర్‌లో 14వేల మందిని, ఈ ఏడాది జనవరిలో 16 వేల మంది కలిపి ఇప్పటికే 30 వేల మంది ఉద్యోగులను అమెజాన్ పక్కనపెట్టింది.

## సామాన్యుల కోసం

# పోస్టాఫీస్‌లో బెస్ట్ స్కీమ్

సామాన్య ప్రజలు తాము సంపాదించిన దాంట్లో కొంత పొదుపు చేయాలనుకుంటారు. అలాంటి వారందరికీ పోస్టాఫీసులో అద్భుతమైన పథకం ఉంది. అదే రికరింగ్ డిపాజిట్ స్కీమ్. ఎలాంటి రిస్క్ లేకుండా స్థిర ఆదాయ అందిస్తుంది. ప్రతి నెలా కొద్ది కొద్దిగా పొదుపు చేసుకుని 5 ఏళ్ల తరువాత పెద్ద మొత్తంలో డబ్బులు అందుకోవచ్చు. కేంద్ర ప్రభుత్వ హామీ ఉండడంతో ఇందులో ఎలాంటి రిస్క్ ఉండదు. క్రమం తప్పకుండా పొదుపు చేస్తే మంచి ఆదాయం పొందవచ్చు. ప్రతి నెలా వేతనం పొందే వ్యక్తులు, గృహిణులు తమ పిల్లల భవిష్యత్తు కోసం పొదుపు చేసే వారికి చాలా మంచి పథకం. మరి ఈ పథకానికి సంబంధించిన వివరాలు, వడ్డీ రేట్లు తెలుసుకుందాం. పోస్టాఫీస్ రికరింగ్ డిపాజిట్ పథకం ద్వారా ప్రస్తుతం వార్షిక వడ్డీ 6.7 శాతంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తోంది. త్రైమాసికానికి ఒకసారి చక్రవడ్డీ లెక్కిస్తారు. అంటే వడ్డీపైన వడ్డీ లభిస్తుంది. జనవరి నుంచి మార్చి 2026 వరకు ఇదే వడ్డీ రేటు లభిస్తుంది. నెలకు కనీసం రూ.100 పెట్టుబడితో రికరింగ్ డిపాజిట్ ఖాతా తెరవవచ్చు. ఆ తర్వాత రూ.10 గుణిజాలలో ఎంతైన జమ చేసుకోవచ్చు. ఈ పథకంలో ఎలాంటి గరిష్ఠ పరిమితి లేదు. కాలపరిమితి 5 సంవత్సరాలుగా ఉంటుంది. 5 సంవత్సరాల మెచ్యూరిటీ టెన్యూర్ ఉంటుంది. క్రమం తప్పకుండా నెల నెలా పొదుపు చేయడం ద్వారా అనుకున్న లక్ష్యాన్ని నెరవెర్చుకోవచ్చు. నెలకు రూ.11,111 జమ చేస్తూ వెళ్తే 5 ఏళ్లలో పెట్టుబడి మొత్తం రూ. 6,66,660 అవుతుంది. దీనిపై ఏడాదికి 6.7 శాతం వడ్డీ చొప్పున చూస్తే వడ్డీ రూపంలో రూ. 1,26,285 వస్తాయి. 5 సంవత్సరాలు పూర్తయితే మెచ్యూరిటీ





నాటికి వడ్డీ, అసలు మొత్తం కలిపి రూ. 7,92,945 వస్తాయి. అంటే దాదాపు రూ.8 లక్షలు చేతికి అందుతాయి. ఈ రికరింగ్ డిపాజిట్ పథకంలో పెట్టుబడి పెట్టేవారికి వడ్డీ మాత్రమే కాకుండా మరికొన్ని అదనపు ప్రయోజనాలు ఉన్నాయి. ఏడాది పాటు వాయిదాలు చెల్లించిన తర్వాత మీ డిపాజిట్ నుంచి కొంత రుణంగా తీసుకోవచ్చు. అనుకోని ఖర్చులు ఎదురైనప్పుడు ఈ లోన్ సదుపాయం ఉపయోగపడు తుంది. అత్యవసర పరిస్థితుల్లో డబ్బు అవసరమై అకౌంట్ క్లోజ్ చేసి అందులోని డబ్బులు మొత్తం తీసుకోవచ్చు. అయితే 3 ఏళ్లు పూర్తయిన తర్వాతే ఖాతా క్లోజ్ చేసేందుకు అవకాశం ఉంటుంది. ఈ పథకంలో చేరేందుకు సమీప పోస్టాఫీసుకి వెళ్లి వివరాలు, కావాల్సిన డాక్యుమెంట్లు అందించి కనీస పెట్టుబడి ఇస్తే ఖాతా ఓపెన్ చేస్తారు. అయితే, పోస్టాఫీసు పథకాల్లో ప్రతి మూడు నెలలకు ఒకసారి వడ్డీ రేట్లను కేంద్ర ప్రభుత్వం సమీక్షిస్తుంది. కొన్నిసార్లు మార్చవచ్చు, కొన్నిసార్లు యథాతథంగా కొనసాగించే అవకాశం ఉంటుంది.

## నెమ్మదించిన సేవల రంగ వృద్ధి



దేశీయ సేవల రంగ వృద్ధి ఈ ఏడాది ఫిబ్రవరిలో స్వల్పంగా నెమ్మదించింది. కొత్త ఆర్డర్లలో పెరుగుదల 13 నెలల కనిష్ఠానికి పడిపోవడం ఇందుకు కారణం. ద్రవ్యోల్బణం పెరగడం, గిరాకీ ఓ మోస్తరుగానే పుంజుకోవడమూ ప్రభావం చూపిందని ఓ నెలవారీ సర్వే తెలిపింది. హెచ్ఎస్‌బీసీ ఇండియా సర్వీసెస్ పీఎంఐ బిజినెస్ యాక్టివిటీ సూచీ ఫిబ్రవరిలో 58.1 పాయింట్లకు తగ్గింది. జనవరిలో ఇది 58.5 పాయింట్లుగా ఉంది. పీఎంఐ పరిభాషలో సూచీ 50 పాయింట్ల ఎగువన ఉంటే ఆ రంగంలో వృద్ధి ఉన్నట్లు; దిగువన ఉంటే క్షీణతగా పరిగణిస్తారు. ఫిబ్రవరిలో పీఎంఐ సూచీ 50 పాయింట్ల ఎగువన ఉన్నందున.. వృద్ధి ఉన్నప్పటికీ, జనవరితో పోలిస్తే స్వల్పంగా నెమ్మదించింది. పోటీ పెరగడంతో కొత్త ఆర్డర్ల రాక నెమ్మదించిందని హెచ్ఎస్‌బీసీ ముఖ్య ఆర్థికవేత్త ప్రంజుల్ భండారి తెలిపారు. అంతర్జాతీయంగా విక్రయాలు పుంజుకోవడంతో, దానికి తగ్గట్లుగా నియామకాలను కంపెనీలు పెంచుకున్నాయని పేర్కొన్నారు. క్లయింట్ల ఎంక్వయిరీలు అధికంగా ఉండటం, మార్కెటింగ్ చర్యల వల్ల కొన్ని విభాగాల్లో విక్రయాలు పెరిగేందుకు తోడ్పడ్డాయని సర్వే వెల్లడించింది. పోటీ పరిస్థితులు పెరగడం వల్ల వృద్ధిపై ప్రభావం పడిందని కొన్ని కంపెనీలు తెలిపాయి. గత ఆగస్టు తర్వాత అంతర్జాతీయ విక్రయాల్లో వేగవంత వృద్ధి నమోదైనట్లు తెలిపింది. కంపెనీల నిర్వహణ వ్యయాలు గణనీయంగా పెరిగాయని, గత రెండున్నరేళ్లలోనే గరిష్ఠంగా నమోదయ్యాయని వివరించింది. దీంతో ఈ వ్యయాల భారంలో చాలా వరకు క్లయింట్లకే కంపెనీలు బదిలీ చేశాయని పేర్కొంది.



# గ్లింప్స్‌తోనే భయపెట్టిన నాగచైతన్య

'అతీంద్రియ శక్తి మేల్కోన్నప్పుడు..సృష్టి ధర్మం తప్పినప్పుడు..విధి ఒక వృషకర్మను ఎంచుకుంటుంది' అనే పవర్‌ఫుల్ డైలాగ్‌తో 'వృషకర్మ' గ్లింప్స్ రిలీజ్ అయింది. 'విరూపాక్ష'ఫేం కార్తిక్ దండు దర్శకత్వంలో నాగచైతన్య హీరోగా నటించిన తాజా చిత్రం 'వృషకర్మ'. ఇందులో చైతూకి జోడీగా మీనాక్షి చౌదరి నటిస్తోంది. జయరామ్, స్పర్ష్ శ్రీవాస్తవ, సత్య కీలక పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా రిలీజ్ అయిన ఈ మూవీ గ్లింప్స్‌లో నాగ చైతన్య లుక్ చాలా పవర్‌ఫుల్‌గా ఉంది. గత చిత్రాలతో పోలిస్తే ఆయన బాడీ లాంగ్వేజ్ గ్రేడ్ చాలా కొత్తగా ఉంది. గ్లింప్స్‌తోనే భయపెట్టేశారు. అజనీష్ లోక్‌నాథ్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఈ గ్లింప్స్‌కు ప్రాణం పోసింది. బి.వి.ఎస్.ఎన్ ప్రసాద్ , సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.

# శివాజీ కొత్త సినిమాకి సూపర్ ఆఫర్

టాలీవుడ్ ఇండస్ట్రీలో హిట్ జోడీగా పేరు తెచ్చుకున్న వారిలో శివాజీ, లయ కూడా ఉంటారు. వీరిద్దరూ చాలా సంవత్సరాల తర్వాత సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని అనే చిత్రంలో కలిసి నటించారు.సుధీర్ శ్రీరామ్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రాన్ని శ్రీ శివాజీ ప్రొడక్షన్స్ బ్యానర్ పై శివాజీ నిర్మించాడు. ఈ సినిమాని మొదట ఈటీవీ విన్ ఓటీటీలో నేరుగా విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. అందుకు సంబంధించిన విడుదల తేదీని కూడా అనౌన్స్ చేశారు. ఆ తర్వాత సడన్గా ఈ చిత్రాన్ని ఓటీటీలో కాకుండా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. అలాగే ఈ మూవీని మార్చి 6వ తేదీన రిలీజ్ చేయనున్నట్లు అనౌన్స్ చేశారు. గత కొంతకాలంగా చిన్న సినిమాలకు టికెట్ రేట్లను తగ్గిస్తూ వస్తున్న విషయం మనకు తెలిసిందే. దానితో కంటెంట్ బాగున్న చిన్న సినిమాలకు మంచి కలెక్షన్లు వస్తున్నాయి. ఇక సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని మూవీ బృందం కేవలం టికెట్ రేట్లను తగ్గించడం మాత్రమే కాకుండా మరో సూపర్ సాలిడ్ ఆఫర్ను కూడా అనౌన్స్ చేసింది. తాజాగా ఈ మూవీ యూనిట్ సింగల్ స్క్రీన్ ఉన్న థియేటర్లలో నలుగురు కలిసి టికెట్ తీసుకున్నట్లయితే 499 రూపాయలకే నాలుగు టికెట్లు మరియు ఒక పాప్‌కార్న్ ఇస్తామని, అదే మల్టీప్లెక్స్ థియేటర్లలో నలుగురికి పాప్‌కార్న్ తో కలిపి టికెట్ ధర కేవలం 699 రూపాయలే అని ప్రకటించారు. మరి ఈ ఆఫర్ ఈ సినిమా కలెక్షన్లపై ఎలాంటి ప్రభావాన్ని చూపుతుందో చూడాలి.



# మీ చెల్లెలు షార్ట్ స్కర్ట్ వేసుకుంటే రేప్ చేయాలని అనిపిస్తుందా?

నటిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న వరలక్ష్మి శరత్‌కుమార్ ఇప్పుడు డైరెక్షన్‌లోకి అడుగు పెట్టింది. ఆమె స్వీయ దర్శకత్వంలో ప్రియమణి, ప్రకాష్ రాజ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'సరస్వతి'.మార్చి 6న ఈ సినిమా విడుదలకు సిద్ధంగా ఉండటంతో.. ప్రమోషన్స్‌లో జోరు పెంచిన చిత్ర బృందం వరుస ఇంటర్వ్యూస్ ఇస్తున్నారు. ఇందులో భాగంగానే రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న వరలక్ష్మి శరత్ కుమార్ మహిళల డ్రెస్సింగ్‌పై షాకింగ్ కామెంట్స్ చేసింది. మహిళలు వేసుకునే బట్టల కారణంగానే చాలా తప్పులు జరుగుతున్నాయని కొంతమంది మెన్స్ అభిప్రాయపడుతున్నారు.. దీనిపై మీరు ఏమంటారు అని యాంకర్ ప్రశ్నించగా.. 'మీకు ఒక చెల్లి ఉంది. ఆ చెల్లి ఒక షాట్ స్కట్ వేసుకుని వెళ్తుంది.. తనని రేప్ చేయాలని మీకు అనిపిస్తుందా? అనిపించదు కదా. ఇప్పుడు మగాళ్లు కూడా ఒక జీన్ ప్యాంట్ ఎంత ఒనీలి ఉంటుంది అంటే బెండ్ చేస్తే మొత్తం తెలుస్తుంది. అలాఅని నేను పోయి వాడిని జంప్ చేసి ఇలా చెయ్, అలా చెయ్ అని చెప్పను కదా.. ఇప్పుడు ఇన్నర్ వేర్ అనేది అందరూ ఉపయోగిస్తారు. మీరు కూడా చెడ్డీలు వేసుకుంటారు. మీది అందరికి కనిపిస్తది పర్వాలేదు. కానీ ఒక ఉమెన్ ది బ్రా స్ట్రాప్ బయటకు కనిపిస్తే చాలు గోల గోల చేస్తారు. లైఫ్ మొత్తం పోయింది అన్నట్లు చేస్తారు. ఏం ఉంది అందులో ఒక ఇన్నర్ వేర్ అంతే కదా. ఊరికే జడ్జ్ చేస్తారు ఎందుకు.. వాళ్ల బాడీ వాళ్ల ఇష్టం కదా. ఇప్పుడు మీ అమ్మతో, చెల్లితో మీకు అలాంటి ఫీల్ లేనప్పుడు బయట అమ్మాయి దగ్గర ఎందుకు ఆ ఫీల్ వస్తుంది' అంటూ ఫైర్ అయింది. ప్రజెంట్ ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ సంచనలంగా మారాయి.



# మరో ఓటీటీకి లాల్ సలాం.. స్ట్రీమింగ్ ఎక్కడంటే?

తమిళ హీరో రజనీకాంత్ ప్రత్యేక పాత్రలో నటించిన చిత్రం 'లాల్ సలామ్'.. 2024 విడుదలైన ఈ మూవీ ఇప్పటికే సన్ నెక్ట్స్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. అయితే, తాజాగా హిందీ వర్షన్ ఓటీటీలోకి వచ్చేసింది.రజనీకాంత్ కుమార్తె ఐశ్వర్య దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో విష్ణు విశాల్, విక్రాంత్ సంతోష్ ప్రధాన పాత్రల్లో నటించిగా రజనీకాంత్ అతిథి పాత్రలో కనిపించారు. 'లాల్ సలామ్' మూవీ సన్ నెక్ట్స్(రాబఅ చీఖ)లో తెలుగు, తమిళ్ వర్షన్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. హిందీ వర్షన్ జియోహాట్‌స్టార్‌లో అందుబాటులో ఉంది. ఈ క్రమంలో తాజాగా హిందీ వర్షన్‌ను అమెజాన్ ప్రైమ్ వీడియోలో కూడా స్ట్రీమింగ్ అవుతుంది. కానీ, ఈ మూవీని చూడాలంటే అదనంగా రెంట్ చెల్లించాల్సి ఉందని పేర్కొనడం విశేషం. ఇప్పటికే ఒక ఓటీటీలో ఉచితంగా చూసే అవకాశం ఉన్న ఈ మూవీకి అదనంగా రెంట్ చెల్లించేలా షరతు పెట్టడం కాస్త ఆశ్చర్యానికి గురిచేస్తుంది. సుమారు రూ. 90 కోట్ల బడ్జెట్‌తో లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద కేవలం రూ. 52 కోట్లు మాత్రమే రాబట్టి భారీ డిజాస్టర్‌గా మిగిలిపోయింది. 'లాల్ సలామ్' కథ మొత్తం 1990ల కాలం బ్యాక్‌డ్రాప్‌తో నడుస్తోంది. మొయిదీన్ భాయ్ (రజనీకాంత్) కుమారుడు సంషి (విక్రాంత్), గురు (విష్ణు విశాల్) స్నేహితులు. షంషుద్దీన్ (విక్రాంత్)ను క్రికెటర్‌ను చేయాలన్నది తండ్రి కల. అనుకున్నట్లు గానే సంషి రాష్ట్ర రంజీ జట్టుకు ఆడటానికి ఎంపికవుతాడు. ఈ క్రమంలో ఆ ఊళ్లో త్రీస్టార్ – ఎంసీసీ టీమ్స్ మధ్య జరిగే క్రికెట్ ఆటతో రెండు మతాల మధ్య గొడవ మొదలౌతుంది. ఆ గొడవలోనే షంషుద్దీన్ చేతిని నరికేస్తాడు గురు అలియాస్ గురునాథం (విష్ణు విశాల్).. దాడి చేసిన గురు కూడా మొయిదీన్ భాయ్‌కి ప్రాణ స్నేహితుడు అయిన (ఫిలిప్ లివింగ్‌స్టోన్) కుమారుడు కావడం విశేషం. హిందూ ముస్లింలు ఐకమత్యంగా ఉండే ఆ ఊరిలో క్రికెట్ వల్ల మత కల్లోలంగా మారుతుంది. ముంబైలో వ్యాపారావేత్తగా రాణిస్తున్న మొయిద్దీన్ అ గ్రామానికి తిరిగొస్తాడు. కుమారుడి చేయి నరికిన స్నేహితుడి కుటుంబాన్ని మొయిదీన్ ఏం చేస్తాడు..? క్రికెట్‌లో గొడవలకు కారణం ఏంటి..? సంషి, గురు ప్రాణ స్నేహితుల మధ్య చిచ్చు ఎలా మొదలైంది..? తన కొడుకు చేయి నరికిన గురును మొయిద్దీన్ ఏం చేశాడు..? అనేది తెలియాలంటే జూన్ 6న సన్ నెక్ట్స్‌లో లాల్ సలామ్ చూడాల్సిందే.

